www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
11.03.2024
సంపుటి:2 సంచిక:147

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# కాంగ్రెస్ తోనే... హైదరాబాద్ అభివృద్ధి

..మిగతా 4 లో

విశ్వ నగరానికి బీజం వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
రియల్ ఎస్టేట్ రంగానికి పూర్తి సహకారం ఉంటుందన్న మంత్రి భట్టి విక్రమార్క




## డిప్యూటీ సీఎం భట్టి ద్రోహం చేసిండు

- ఖమ్మం సీటు రాకుండా అడ్డుకుంటున్నాడు
- భట్టికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి లైఫ్ ఇచ్చింది నేనే
- కంటతడి పెట్టుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తనకు ద్రోహం తలపెట్టాడని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఆరోపించారు. ఖమ్మం సీటు రాకుండా భట్టి విక్రమార్క అడ్డం పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీలో నాలుగేండ్లుగా ఒక్క పదవి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలో వీహెచ్ మీడియాతో మాట్లాడుతూ.. కంటతడి పెట్టుకున్నారు. గతంలో భట్టి విక్రమార్కకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది తానేనని చెప్పుకున్నారు. 'మొదట సీటు ఇస్తామన్నారు. ఇప్పుడు నన్ను పట్టించుకోవడం లేదు. నాకు సీటు రాకుండా భట్టి ఎందుకు అడ్డుకుంటున్నారో నాకు తెలియడం లేదు. నా కుటుంబం నుంచి

..మిగతా 2 లో



# కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బీజేపీ ట్రబుల్!

## ఆపరేషన్ ఆకర్ష్‌తో సైలెంట్‌గా కమల వికాసం

*పార్లమెంట్ఎన్నికలకు ఇప్పటికే తెలంగాణలో 9 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. పట్టున్న ప్రాంతాల్లో ప్లానింగ్‌తో నేతలను బరిలో దింపిన కమలదళం.. మిగిలిన స్థానాల్లో బలమైన నేతల కోసం పక్కా వ్యూహంతో ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. ఇప్పటికే మొత్తం ఆరుగురు బీఆర్ఎస్ నేతలతో పాటు మరో నేత కాషాయ కండువా కప్పుకున్నారు. ఇద్దరికి చేరిన కొన్ని గంటల్లోనే తొలి జాబితాలో స్థానం దక్కింది. తాజాగా చేరిన నలుగురు నేతలకు టికెట్ కన్ఫార్మ్ అనే టాక్ వినిపిస్తోంది. బీజేపీ స్టైల్‌లో జరుగుతున్న చేరికలను గమనిస్తే రాష్ట్రంలో బీఆర్ఎస్ లక్ష్యంగా వెళ్తోంది. పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్‌తో ఒరిగేదేమి లేదని ప్రచారం చేస్తూ.. కేంద్రంలో తమ విజయ అవకాశాలను ఎరగా వేసి నేతలను పార్టీలోకి చేర్చుకుంటోంది. బీజేపీ వ్యూహంతో బీఆర్ఎస్‌ఖాళీ అవుతుంటే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు కఠినమైన పరీక్ష ఎదురవ్వక తప్పదనిపిస్తోంది. రాష్ట్రంలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో దూసుకెళ్తున్న కమలం పార్టీ మిగిలిన రెండు పార్టీలకు ట్రబుల్ క్రియేట్ చేస్తోంది.*

- పట్టున్న సిట్టింగ్, మాజీ లీడర్లకు గాలం
- పార్టీలో చేర్చుకుని వెంటనే.. ఎంపీ టికెట్లు..
- ఇప్పటికే 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- బీఆర్ఎస్‌కు ఝలక్.. కాంగ్రెస్‌కు కంగారు
- అభ్యర్థుల ప్రకటనపై లీడర్ల ఫుల్‌జోష్..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
తమకు బలమైన అభ్యర్థులు లేని చోట బీజేపీ ఆచి తూచి అడుగేస్తోంది. బీఆర్ఎస్‌లో సిట్టింగ్ లేదా మాజీలకు గాలం వేస్తోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌ను వీడేందుకు ఆ పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. అందులో లోక్ సభ ఎన్నికలకు పనికి వచ్చే వారిని కమల దళం ఒడిసిపట్టుకొని పార్టీలో చేర్చుకుంటోంది. ఆ కోవలోనే సిట్టింగ్ ఎంపీలు బీబీ పాటిల్, పోతుగంటి రాములు కాషాయం కండువా కప్పుకోవడం.. బీబీ పాటిల్ కు జహీరాబాద్‌టికెట్, రాములు కుమారుడు భరత్‌కు నాగర్ కర్నూలు స్థానం ఇవ్వడం చకాచకా జరిగిపోయాయి. మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ స్థానాలకు సరైన అభ్యర్థుల కోసం ఎదురుచూస్తున్న బీజేపీ.. అసంతృప్త బీఆర్ఎస్ నేతలతో టచ్‌లోకి వెళ్లింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీతారాం నాయక్‌తో కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లి నేరుగా పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందే బ్యాక్ గ్రౌండ్ హోం వర్క అంతా బీజేపీ పూర్తి చేసింది. ఖమ్మం నుంచి జలగం వెంకట్ రావుతో చర్చలు జరిపి పార్టీలో చేర్చుకున్నారు. ఆదిలాబాద్ నుంచి మాజీ ఎంపీ నగేశ్‌ను ఒప్పించి బీజేపీలోకి లాక్కున్నారు. నల్గొండ స్థానానికి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి సైలెంట్‌గా బీజేపీలోకి వచ్చేశారు. పెద్దపల్లి

..మిగతా 2 లో



## కాళేశ్వరంలా కూలిపోయిన ప్రాజెక్టు దేశ చరిత్రలోనే లేదు!

- ప్రాజెక్టు విషయంలో మాజీ సీఎం కేసీఆర్‌ది తప్పుడు నిర్ణయం
- లక్షల కోట్లు ఖర్చుపెట్టినా వేల ఎకరాలకు సాగునీళ్లియ్యలే..
- ప్రాజెక్టుపై ఒక్క రూపాయి ఖర్చు చేసినా వృథాయే..
- ప్రాణహిత వద్ద నీళ్లు వాడుకోవాలని కాగ్ చెప్పింది
- 'కాళేశ్వరం బీఆర్ఎస్ అబద్ధాలు, కాగ్ వాస్తవాలు' చర్చలో ప్రొ.కోదండరాం
- ఎన్డీఎస్‌ఏ రిపోర్టు ఆధారంగా ముందుకు సాగాలన్నా మేధావులు

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:
కాళేశ్వరం పై బీఆర్ఎస్ అబద్ధాలు చెబుతోందని, కాగ్ చెప్పిన వాస్తవాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం సవాల్ చేశారు. ఆదివారం కోదండరాం సోమాజిగూడ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితికి పని చేసిన హన్మంతరావు కూడా కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టొద్దన్నప్పటికీ కేసీఆర్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదన్నారు. కాగ్ రిపోర్టులో ఉన్న అంశాలు మనమే సొంతంగా రాసినట్టుందని.. ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు ఆర్థిక అంశాల గురించి అంచనా వేయకుండా నిర్మించారని ఆరోపించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను కొందరికి గుండుగుత్తగా కేటాయించారని కాగ్

..మిగతా 2 లో




## హుందాగా మాట్లాడటం నేర్చుకో

- ఎన్నికల్లో గెలిస్తే మగాడు.. లేదంటే కాదా?
- మల్కాజిగిరికి రా చూసుకుందాం
- కాళేశ్వరం బాగు చేసి రైతులకు నీళ్లివ్వండి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా చిల్లర మాటలు మాని.. హుందాగా ప్రవర్తించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తన సవాల్ కు స్పందించి మల్కాజిగిరిలో గెలిచి దమ్మేంటో నిరూపించుకోవాలని ఛాలెంజ్ చేశారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. 'ఎన్నికల్లో గెలిస్తే మగాడు. ఓడితే కాదా.?. నా సవాల్ ను రేవంత్ రెడ్డి ఎందుకు స్వీకరించడం లేదు. మల్కాజిగిరిలో ఇద్దరం పోటీ చేద్దాం. ఎవరు మగాడో తేల్చుకుందాం. మా అయ్య పేరు కేసీఆర్. నేను ఉద్యమం చేసి రాజకీయాల్లోకి వచ్చాను. అంతేకానీ రేవంత్ రెడ్డిలాగా రాంగ్ రూట్ లో రాలేదు.' అంటూ మండిపడ్డారు.

**ఈ నెల 17 వరకే..**
కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ నెల 17 వరకూ ఓపిక పడతామని.. కాంగ్రెస్ వంద రోజుల పాలన పూర్తయ్యాక ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు. 'మేడిగడ్డలో 85 పిల్లర్లు ఉంటే.. అందులో మూడు కుంగిన మాట వాస్తవమే. అంతే కానీ కాళేశ్వరం, మేడిగడ్డ కుంగిపోలేదు. 3 నెలల్లో

..మిగతా 2 లో

## కురుస నాయకుల కామెంట్లకు స్పందించను

- 'ఈటల రాజేందర్ ఒక్క వర్గానికి సంబంధించిన బిడ్డ కాదు'
- సీఎం రేవంత్ కామెంట్స్‌పై ఈటల రాజేందర్ కౌంటర్
- ముందుంది ముసళ్ల పండుగ అంటూ హెచ్చరిక

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డి తమపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ స్పందించారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నన్ను పట్టుకొని మల్కాజిగిరికి ఈటల రాజేందర్ కు సంబంధం ఏంటి అని అడుగుతున్నాడు. ఈటల రాజేందర్ అనేటోడు ఒక కులానికో, ప్రాంతానికో, మతానికి సంబంధించిన బిడ్డ కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ 22 ఏండ్ల కాలంలో తెలంగాణ మట్టిబిడ్డగా, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయికి వచ్చిన బిడ్డను అని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరి మీద పడితే వారి మీద, ఏది పడితే అదే.. చప్పట్లు కొట్టగానే రెచ్చిపోయి మాట్లాడేవారు కొంతమంది ఉంటారు. కానీ ముందుంది ముసళ్ల పండగ అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ రాష్ట్రంలో తొలి ఆర్థికమంత్రిగా వచ్చినప్పుడు శూన్యం నుంచి ఒక బడ్జెట్



..మిగతా 2 లో

## నేడు యాదాద్రి, భద్రాద్రి పర్యటనకు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఆయనతో పాటు ఆరుగురు మంత్రులు కూడా..
- '-ఇందిరమ్మ ఇండ్ల పథకం' ప్రారంభం
- ముందుగా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు హాజరు
- మధ్యాహ్నం భద్రాద్రి సీతారాముల సన్నిధికి..
- సాయంత్రం మణుగూరులో 'ప్రజాదీవెన సభ'



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డి యాద్రాద్రి, భద్రాద్రి పర్యటన ఖరారైంది. నేడు ఆయన ముందుగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. సీఎంతో పాటు ఆరుగురు మంత్రులు కూడా యాద్రాద్రికి వెళ్లనున్నారు. నేటి నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల మొదటి రోజు పూజలలో సీఎంతో పాటు మంత్రులు పాల్గొననున్నారు. యాదాద్రి దర్శనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి నేరుగా భద్రాచలం వెళ్లనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన యాదాద్రి ఆలయాన్ని దర్శించుకోవడం మొదటి సారి కావడం విశేషం. మధ్యాహ్నం సీఎం భద్రాచలం సీతారాములను దర్శించుకోనున్నారు. అనంతరం భద్రాచలం మార్కెట్

..మిగతా 2 లో

## బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఖరారు!



- ఎంపీ సీట్ల పంపిణీపై క్లారిటీ
- 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆర్ఎస్‌పీ
- బెహన్జీ పర్మిషన్‌ఇచ్చిందని సోషల్‌మీడియాలో పోస్ట్
- త్వరలోనే సంయుక్త ప్రకటన ఉంటుందని వెల్లడి
- బీఆర్ఎస్'ఎన్డీఏ, ఇండియా' కూటముల్లో లేనందునే దోస్తీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తెలంగాణ రాజకీయాలు క్రమంగా హీటెక్కుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు క్యాండిడేట్ల ఫస్ట్‌లిస్ట్ లో భాగంగా అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సారి ఎన్నికల్లో పొత్తులు కీలక కానుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ పార్టీ సీపీఐతో గత ఎన్నికల మాదిరిగానే పొత్తు పెట్టుకుంటుండగా, బీఆర్ఎస్ బీఎస్పీతో జతకడుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఇరు పార్టీల కలయిక హాట్ టాపిక్ గా

..మిగతా 2 లో

# మహిళలకు రూ.2,500 అమలు..

- ముహూర్తం ఫిక్స్‌చేసిన సీఎం రేవంత్
- నేడు భద్రాద్రి వేదికగా ప్రకటించే ఛాన్స్?
- ఈ నెల 12న కేబినెట్ బేటీ లో నిర్ణయం




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
మహిళలకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. మరో రెండు గ్యారంటీల అమలుకు నిర్ణయించారు. ఈ నెల 12న జరిగే కేబినెట్ మీటింగ్‌కు అధికారికంగా ఆమోద ముద్ర వేయనున్నారు.
మరో నాలుగు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండటంతో..ఈ లోగానే పథకాలను ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం పథకం అమలుకు రేవంత్ డిసైడ్ అయ్యారు.

**మరో రెండు గ్యారంటీల అమలు**
తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను హామీగా ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగింటిని ప్రారంభించింది. మిగిలిన రెండు గ్యారెంటీలను అమలు చేయటానికి రంగం సిద్ధం చేసింది. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని ప్రారంభించనున్నారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలతో నిర్వహించనున్న భారీ సదస్సులో.. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం పథకంపై సీఎం కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు..ఎంత మేర ఆర్థిక భారం పడుతుందనే అంశం పైన అంచనాకు వచ్చారు.

**మంత్రివర్గ భేటీలో నిర్ణయం**
ఈ నెల 14 లేదా 15వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో, ఈ నెల 12న తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మహాలక్ష్మి పథకం కింద రూ 2500 చొప్పున అందించే భృతి అమలు పై నిర్ణయం ప్రకటించనున్నారు. అదే రోజు పరేడ్ గ్రౌండ్స్ సభలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించనున్నారు. లక్ష మంది స్వయం సహాయక

..మిగతా 2 లో



# కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బీజేపీ ట్రబుల్!

**మొదటిపేజీ తరువాయి**

శ్రీనివాస్‌ను జాయిన్ చేసుకున్నారు. ఇలా అందివచ్చిన నేతలను చేజారిపోకుండా.. చాకచాక్యంగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు మెంబర్, ఎంపీ లక్ష్మణ్ ఢిల్లీ తీసుకెళ్లి దగ్గరుండి పార్టీ కండువాలు కప్పిస్తున్నారు. బీఆర్ఎస్‌ను ఖాళీ చేయడమే లక్ష్యంగా చేరికలు సాగుతున్నాయి.ఓ వైపు చేరికలతో గులాబీ పార్టీని ఖాళీ చేస్తున్న బీజేపీ.. మరోవైపు బలమైన ప్రత్యర్థులను రెడీ చేస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి సవాల్ విసురుతోంది. దీంతో చాలా చోట్ల కాంగ్రెస్‌కు టఫ్ ఫైట్ తప్పకపోవచ్చు. మెజార్టీ స్థానాల్లో గెలుస్తామని కాషాయదళం దీమా వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కంగారుపెడుతోంది. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో అమలులో విఫలమైందని బీజేపీ తూర్పారపడుతోంది. పదేండ్ల మోడీ పాలనకు ఓటు వేయమని అడిగే దమ్ము తమకు ఉందని.. రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ము కాంగ్రెస్‌కు ఉందా అంటూ సవాల్ విసురుతోంది. కాంగ్రెస్‌ను హామీలపై విడిచిపెట్టబోమని.. లోక్ సభ ఎన్నికల్లో అధిక స్థానాల్లో జయకేతనం ఎగురవేసి మరింత పోరాటం చేస్తామని బీజేపీ అంటోంది. బీజేపీలోకి వలసలు ఇంకా కొనసాగుతాయని ఆ పార్టీ సంకేతాలు ఇస్తోంది. వరంగల్ నుంచి ఓ బీఆర్ఎస్‌మాజీ ఎమ్మెల్యేతో చర్చలు జరుగుతున్నట్లు చెబుతున్నాయి పార్టీ వర్గాలు. అభ్యర్థుల ప్రకటనతోనే కాదు.. మిగిలిన స్థానాల్లో అనువైన నేతల కోసం బీజేపీ కచ్చితమైన ప్రణాళికతో ఇటు బీఆర్ఎస్‌కు.. అటు కాంగ్రెస్‌ను కలవరపెడుతోంది.

## కాళేశ్వరంలా కూలిపోయిన ప్రాజెక్టు దేశ చరిత్రలోనే లేదు!

**మొదటిపేజీ తరువాయి**

వెల్లడించిందన్నారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిసి కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు.

దేశ చరిత్రలోనే కాళేశ్వరంలాగా కూలిపోయిన ప్రాజెక్టు లేదంటూ.. తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరంలో 3 పిల్లర్లు కుంగిపోవడం కాదని.. మూడు వ్యవస్థలే కుప్పకూలిపోయాయంటూ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కాగ్ సూచనలను ఏమాత్రం పట్టించుకోకుండా గత ప్రభుత్వం సొంత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందంటూ తీవ్ర విమర్శలు చేశారు.

ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం కుంగుబాటుకు బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోందండరాం కోరారు. బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు పైన అసత్య ప్రచారాలు చేసి తప్పించుకుందామని ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ నుంచి కాళేశ్వరం ప్రాజెక్టుకు 80 శాతం నీళ్లు ఎత్తిపోస్తామని గత ప్రభుతం మాటలు చెప్పిందని.. కానీ మల్లన్న సాగర్‌లో 20 టీఎంసీలు నీళ్లు నింపితేనే 5 లక్షల మంది ప్రాణాలకు అపాయమని అధికారులు హెచ్చరిస్తున్నట్లు కోదండరాం గుర్తు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై సరైన విచారణ జరగకుండా డబ్బు ఖర్చు పెట్టకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌కు కోదాండరాం సూచించారు. కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిగా పక్కన పెట్టారని మండిపడ్డారు. అంతర్జాతీయ నిపుణుల సూచనలు తీసుకొని ప్రాజెక్ట్ రిపేర్ల విషయంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఒక డ్యాం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని కేసీఆర్ కుటుంబంపై కోదండరాం తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు.

## నేడు యాదాద్రి, భద్రాద్రి పర్యటనకు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి**



యార్డ్ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం భద్రాచలం ఆలయ అభివృద్ధిపై అధికారులతో కలిసి చర్చించనున్నారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు మణుగూరు 'ప్రజాదీవెన' సభలో రేవంత్ పాల్గొంటారు. ఈ సభలో ప్రసగించిన అనంతరం సాయంత్రం 5 గంటలకు హెలికాప్టర్ లో బేగంపేటకు చేరుకుంటారు.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం**

ఎన్నికల హామీలైన ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఈ నెల 11న భద్రాచలంలో ప్రారంభించినున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకం విధివిధానాలు, గైడ్‌లైన్స్‌తయారు చేయాలని సీఎం అధికారులను ఇప్పటికే ఆదేశించారు. స్థలం ఉన్న వారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇల్లు లేని పేదలకు స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం తెలిపారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు.

## రేవంత్ .. హుందాగా మాట్లాడటం నేర్చుకో

**మొదటిపేజీ తరువాయి**

ఆ పిల్లర్లను బాగు చేయలేరా.?. అసంబద్ధమైన హామీలు ఇచ్చి కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించారు. గొర్రె కసాయిని నమ్మినట్లు ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రుణమాఫీ చేయాలి. వంద రోజులు పూర్తయ్యాక ఆడబిడ్డలు కాంగ్రెస్ భరతం పడతారు.' అని వ్యాఖ్యానించారు.

**'ఎవరినీ తప్పుపట్టలేం'**

ఎన్నికల్లో అందరూ కష్టపడి పని చేశారని.. ఎవరినీ తప్పు పట్టలేమని కేటీఆర్ అన్నారు. 'మబ్బుల వెనక్కి పోతేనే సూర్యుడి విలువ తెలుస్తుంది. మనం కూడా కొద్ది రోజుల్లో మళ్లీ వెలుగులోకి వస్తాం. కరీంనగర్ లో ఎండిన పొలాలు పరిశీలించినప్పుడు రైతులు బాధ పడుతున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి మళ్లీ అర్ధరాత్రి పొలం వద్దకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. సామాన్య ప్రజలు, రైతులు, మహిళల్లో మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నాం అనే బాధ ఉంది. జరిగిందేదో జరిగింది మనస్సులోంచి తీసేయండి. అందరూ గట్టిగానే కష్టపడి నిలబడ్డారు. నిజం గడపదాటేలోగా అబద్ధం ఊరంతా తిరిగొస్తుందని పెద్దలు ముందే చెప్పారు. నిజాయితీ గల మోసగాడు రేవంత్ రెడ్డి.' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఆడపిల్లల వివాహాలకు తులం బంగారం ఇస్తామని రేవంత్ ఎన్నికల టైంలో చెప్పారని.. 3 నెలలవుతున్నా ఇంత వరకూ ఆ ఊసే లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇప్పటికీ కేసీఆర్ అమలు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. 'వంద రోజులు పూర్తైన తర్వాత కాంగ్రెస్ పార్టీకి బొంద తవ్వేది ఆడబిడ్డలే. మహాలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది.?. రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు యాసంగి పంట కోతకు వస్తుంది. సీఎం రేవంత్ కు చిత్తశుద్ధి, రైతుల మీద ప్రేమ ఉంటే ఎన్నికల కోడ్ వచ్చే లోపు బోనస్ ప్రకటించాలి.' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# టీఎంసీ సంచలనం.. ఒకేసారి 42 అభ్యర్థుల లిస్ట్



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ పార్టీ మొత్తం 42 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. గతంలో ఇండియా కూటమి నుంచి వైదొలిగిన టీఎంసీ.. బెంగాల్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బెంగాల్‌లో టీఎంసీతో పొత్తు.. సీట్ల సర్దుబాటుపై ఆశలు పెట్టుకుంది. ఒంటరిగా పోటీచేస్తామని అన్నట్లుగానే.. తాజాగా మొత్తం అభ్యర్థుల జాబితాను టీఎంసీ విడుదల చేయటం గమనార్హం.

టీఎంసీ అభ్యర్థులు ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ.. బీజేపీతో పోరాడాలని ఎప్పటినుంచో భావిస్తోందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ టీఎంసీకి కౌంటర్ వేశారు. 'పశ్చిమబెంగాల్‌లో టీఎంసీతో గౌరవప్రదమైన సీట్ల భాగస్వామ్య ఒప్పందం కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ పదేపదే ప్రకటిస్తూ వచ్చింది. అటువంటి ఒప్పందాన్ని చర్చల ద్వారానే ఖరారు చేయాలని.. ఏకపక్ష ప్రకటనల ద్వారా కాదని కాంగ్రెస్ ఎప్పుడూ చెబుతోంది. కాంగ్రెస్ ఎప్పటి నుంచో ఇండియా కూటమిగా బీజేపీపై పోరాడాలని భావిస్తోంది' అని జైరాం రమేష్ అన్నారు.

**పీఎంవోకు సమాచారం...**

టీఎంసీ ఎంపీ అభ్యర్థుల ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి విమర్శలు గుప్పించారు. 'భారతదేశంలో ఆమె వంటి ఓ నేతను నమ్మవద్దని సీఎం మమతా బెనర్జీ ఈ రోజు నిరూపించారు. మమతా బెనర్జీ భయపడుతోంది. ఎందుకంటే ఇండియా కూటమిలో ఉంటే ప్రధాని మోదీ బాధపడతారు. ఆమె ఇండియా కూటమి నుంచి వైదొలిగిన సమయంలో పీఎంఓకు సమాచారం ఇచ్చారు. తన (మమతా) వల్ల మోదీ బాధపడకూడదని.. బీజేపీ వ్యతిరేక కూటమిలో ఉండి పోరాటం చేయవద్దని ఆమె ఈ నిర్ణయం తీసుకుంది' అని అధిర్ రంజన్ ఆరోపణలు చేశారు. ఇక.. టీఎంసీ 9మంది సిట్టింగ్ ఎంపీలను పక్కనపెట్టడం గమనార్హం. అదే విధంగా ఎంపీ అభ్యర్థులుగా ఏడుగురు కొత్తవారికి అవకాశం కల్పించారు. ఇక.. కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ ప్రాతినిధ్యం వహిస్తున్న బహరాంపూర్ సెగ్మెంట్‌లో మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌ను బరిలోకి దించింది టీఎంసీ. ఇక్కడ అధిర్ రంజన్ ఐదు సార్లు విజయం సాధించారు. ఇండియా కూటమిలో భాగంగా పశ్చిమ బెంగాల్ సీట్ల సర్దుబాటులో కాంగ్రెస్ మూడు సిట్లను డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో సిట్ల సర్దుబాటు సరిగా లేదని మమతా బెనర్జీ తాము ఒంటరిగానే బరిలోకి దిగుతామని ప్రకటించటం గమనార్హం.



## రేపు అమిత్ షా రాక

- నేడు బీజేపీ ఎన్నికల కమిటీ మీటింగ్
- అనంతరం అభ్యర్థుల ప్రకటన?
- భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశం సోమవారం సాయంత్రం ఢిల్లీలో జరగనుంది. తెలంగాణ నుంచి ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ మీటింగ్ అనంతరం పలు లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. మిగిలిన 8 స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తారా? లేక అందులోని కొన్ని స్థానాలకే అభ్యర్థులను ప్రకటిస్తారా? అనేది చూడాలి. ఇదిలా ఉండగా మంగళవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా టూర్ ఖరారైంది. మంగళవారం ఉదయం 11 గంటలకు చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి షా పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంపీరియల్ గార్డెన్ లో సోషల్ మీడియా వారియర్స్ తో అమిత్ షా మీటింగ్ నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఎల్బీ స్టేడియంలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులతో విజయ సంకల్ప సభ సమ్మేళనం నిర్వహిస్తారు. అనంతరం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయానకి అమిత్ షా రానున్నారు. కాగా ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్, డీకే అరుణ, బండి సంజయ్ కుమార్, తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, ఏపీ జితేందర్ రెడ్డి, ఈటల రాజేందర్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, రాష్ట్ర పదాధికారులు తదితరులు పాల్గొంటారు.

## రైతులకు నీళ్లివ్వడం ప్రభుత్వానికి చేతకావడం లేదు

- ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అవుతుంది
- మార్పు తెస్తామంటే అవకాశం ఇచ్చారు
- నీళ్లు లేక ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తున్నారు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్ :**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అవుతుందని.. ఈ సమయం తక్కువేం కాదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మార్పు తెస్తామని ప్రజలకు చెబితే.. అవకాశం ఇచ్చారని.. ఈ మార్పు తిరోగమనంలా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో పొందిన అనేక అవకాశాలు ఇవాళ తెలంగాణ ప్రజలు కోల్పోతున్నారన్నారు. పల్లెల్లో, పట్టణాల్లో నీళ్లు లేక ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కేసీఆర్‌పై నమ్మకంతో అత్యధికంగా యాసంగి పంట వేశారని.. కాంగ్రెస్ పార్టీ రావడంతోనే కరువు వచ్చిందన్నారు. నాగార్జున సాగర్‌లో 510 అడుగుల నీరున్నా రైతులకు బీఆర్ఎస్ హయాంలో నీరు ఇచ్చామన్నారు. ప్రస్తుతం సాగర్‌లో నీళ్లున్నా ప్రభుత్వానికి రైతులకు నీళ్లివ్వ చేతకావడం లేదని మండిపడ్డారు. కర్ణాటకలో నీళ్లున్నా.. ప్రభుత్వం కాంగ్రెస్సే ఉన్నా అడగడం చేతకావడం లేదన్నారు. మానవ బాంబులు అయితం.. పేగులు మెడలో వేసుకుంటాం అంటూ ఏం భాష రేవంత్‌రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఇవాళ రైతులు పేగులు నీ మెడలో వేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇవాళ వ్యవసాయరంగంపై సమీక్ష లేదని.. పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇవాళ కాళేశ్వరంలో 400 క్యూసెక్కుల నీరు వృథాగా పోతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కరువు కనపడడం లేదని.. బీఆర్ఎస్ శంకుస్థాపనలు చేసిన పనులు మొదలుపెట్టుకుంటూ.. 90 రోజుల్లో అది చేశాం.. ఇది చేశామనీ గొప్పలు చెప్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కొట్టుకొని పోవాలని చూస్తున్నారని.. బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నీటి పారుదలపై సమీక్ష చేయాలని.. రైతాంగానికి ఏం భరోసా ఇస్తరో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మాని.. కరువు పర్యటన చేయాలన్నారు. గుత్తా అమిత్‌రెడ్డిని ఎవరూ అడ్డుకోవడం లేదని.. ఆయనే ప్రకటన చేసుకున్నాడన్నారు. ఆయనే అడ్డుకుంటున్నారని చెప్తున్నారని.. రెండు రోజుల్లో నల్లగొండ , భువనగిరి అభ్యర్థుల ప్రకటన ఉంటుందని తెలిపారు.

## భారత జాగృతి కమిటీలు రద్దు..

**విశాలభారతి,హైదరాబాద్:**



భారత జాగృతి కమిటీలన్నీ రద్దయ్యాయి. విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు భారత్ జాగృతి అధ్యక్షురాలు కవిత కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కమిటీల రద్దు తక్షణం అమలులోకి వస్తుందని కార్యాలయంలో పేర్కొంది. అయితే, కమిటీల రద్దుకు సంబంధించి కారణాలు తెలియరాలేదు.

## డిప్యూటీ సీఎం భట్టి ద్రోహం చేసిండు

**మొదటిపేజీ తరువాయి**

ఎవరూ రాజకీయాల్లో లేరు. సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ నాకు న్యాయం చేయాలి. గత ఎనిమిదేళ్లుగా నాకు ఎలాంటి పదవీ ఇవ్వలేదు. క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ లేదు. స్టార్ క్యాంపెయిన్ లో చోటు లేదు. అయినప్పటికీ తనకు ప్రజల్లో అభిమానం ఉంది. ఎవరు తనకు వ్యతిరేకంగా చేసినా ఆ భగవంతుడు ఉన్నాడు.' అని వీహెచ్ పేర్కొన్నారు.



## ఉద్యమంలో మిలియన్ మార్చ్ కీలకం

- ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమం
- నిర్బంధాలు.. అరెస్టులు.. దిగ్బంధాలను ఎదుర్కొన్నాం
- ఎమ్మెల్యే హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో కీలక ఘట్టం మిలియన్ మార్చ్ అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన ప్రజా విప్లవమని చెప్పారు. నిర్బంధాలు.. అరెస్టులు.. దిగ్బంధాలను ఎదుర్కొంటూ జల మార్గం గుండా పడవలో వచ్చి మిలియన్ మార్చ్ లో పాల్గొన్న సందర్భం నేటికి 13 ఏండ్లయినా ఇంకా కళ్ళముందు కదలాడుతూనే ఉందంటూ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఆ నాడు తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి, ఉద్యమ స్ఫూర్తికి వందనమని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదిగా పంచుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో మిలియన్ మార్చ్ కీలక ఘట్టం. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన ప్రజా విప్లవం

## మహిళలకు రూ.2,500 అమలు..

**మొదటిపేజీ తరువాయి**

బృందాల మహిళలతో ప్రభుత్వం నిర్వహించనున్న ఈ సదస్సులోనే.. మహిళలకు వడ్డీ లేని రుణాలిచ్చే అంశంపైనా సీఎం ప్రకటన చేయవచ్చని తెలుస్తోంది. దీనిపైనా క్యాబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు చికిత్స, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించింది.

**కీలక నిర్ణయాల దిశగా**

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున అందించే పథకం అమలుపై సంబంధిత అధికారులు కసరత్తు వేగవంతం చేసారు. ఈ సారి మంత్రివర్గ సమావేశంలో ఎమ్మెల్సీల నియామకం పైన నిర్ణయం తీసుకోనున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను తీసుకురానుంది. ఈ మేరకు పథకం అమలులో కొన్ని మార్పులు చేయాలని భావిస్తోంది. ధరణి పోర్టల్‌లో సమస్యలు, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) తదితర అంశాలూ క్యాబినెట్ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అయితే, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు దక్కించుకోవటం పైనే రేవంత్ గురి పెట్టారు. దీంతో, ఎన్నికల ముందు జరిగే ఈ మంత్రివర్గ సమావేశంలో తీసుకొనే నిర్ణయాల పైన ఉత్కంఠ నెలకొంది.

## బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు ఖరారు!

**మొదటిపేజీ తరువాయి**

మారింది. పొత్తు ఉంటుందా? లేదా అనే విషయమై బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అనుమతి లభించిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదివారం సోషల్‌మీడియా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఇరు పార్టీలు కలిసి పోటీచేస్తాయని ప్రకటించారు. బీఎస్పీ- బీఆర్ఎస్ పార్టీల కూటమి చర్చలపై రాష్ట్రంలో ఏర్పడిన సందిగ్ధానికి బెహన్జీ మాయావతి తెరదించారని ఆయన వివరించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ఎన్డీయే, ఇండియా కూటమిలో లేనందున ఆ పార్టీతో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేయడానికి పార్టీ హై కమాండ్ అనుమతించిందని తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీలు ఉమ్మడిగా పోటీ చేసే స్థానాలపై త్వరలో స్పష్టత ఇవ్వనున్నట్లు వివరించారు. బీఎస్పీ, బీఆర్ఎస్ కూటమి కలిసి పోటీ చేసే స్థానాలపై త్వరలోనే సంయుక్త ప్రకటన ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో జరిగే తదుపరి చర్చలకు పార్టీ రాజ్యసభ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్ బెహన్జీ దూతగా హాజరుకానున్నారని తెలిపారు. ఇరు పార్టీల మధ్య సీట్ల పంపకాలు, ఉమ్మడి భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే సంయుక్తంగా మీడియాకు వెల్లడిస్తామన్నారు.బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తులపై మీడియాలో వస్తున్న నిరాధారమైన వార్తలు, వదంతులు ,దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు నమ్మవద్దని ఆర్ఎస్ పీ రిక్వెస్ట్ చేశారు.

## కురుస నాయకుల కామెంట్లకు స్పందించను

**మొదటిపేజీ తరువాయి**

తెచ్చుకున్నాం. ఈనాడు ఈ రాష్ట్ర ఆర్థికస్థితి ఏముందో, ఏం కాగలదో చెప్పగలిగే సత్తా నాకుంది.

కానీ మూడు నెలలకే ఎవరి మీద విమర్శ చేయకూడదు కాబట్టి చేయడంలేదు. నా మొత్తం రాజకీయ జీవితంలో ఏ నాయకుడి మీదగానీ, ఏ పార్టీ మీదగానీ వ్యక్తిగతమైన దూషణలు చేయలేదు. నేను సంస్కారం ఉన్నవాడిని అని ఈటల రాజేందర్ అన్నారు. ఏ పొలిటికల్ లీడర్ చాలా ఎవాల్వై ఉండాలి, ఉన్నతంగా ఉండాలి. సంకుచితంగా ఉండేవాడు పొలిటికల్ లీడర్ కాదని, పొలిటికల్ లీడర్ సంకుచితవాది, డైరెక్షన్ లేని వాళ్ళు అయితే వ్యవస్థ కూలిపోద్ది అని నమ్మేవాడిని నేను అని ఆయన అన్నారు. అలాంటి చిన్న, కురుస నాయకులు గురించి నేను మాట్లాడనని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి రాసుకున్నోడికి తెలవదు, విన్న మనకు కూడా తెలుసుకునే ఆస్కారం లేకుండా పోయిందన్నారు. ఇచ్చిన హామీలు అమలై మా ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటున్నానని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
3
సోమవారం, 11.03.2024
హైదరాబాద్


# పొత్తులతో బాబు.. ప్రజలతో మనం



- చంద్రబాబుకు ఉన్నట్లు నాకు పదిమంది స్టార్లు లేరు
- ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్నాను
- సిద్ధం సభలో సీఎం జగన్ వ్యాఖ్యలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** 'పార్టీల పొత్తులతో బాబు.. ప్రజలే బలంగా మనం. చంద్రబాబుకు ఉన్నట్లు నాకు పదిమంది స్టార్లు లేరు. స్టార్ క్యాంపెయినర్లు లేరు. అబద్ధాలకు రంగులు పూసే మీడియా లేదు. రకరకాల పార్టీలతో పొత్తులు లేవు. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్న నాకు ఉన్నదల్లా ప్రజల బలమే' అని సిద్ధం సభలో జగన్ అన్నారు. రాష్ట్రంలో 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ సిద్ధం అంటూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ వస్తున్నారు సీఎం జగన్. ఈరోజు ఆఖరి సిద్ధం సభను బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద ఏర్పాటు చేసారు. ఈ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. మరో నాలుగు రోజుల్లోపే ఎన్నికల నోటిఫికేషన్ రావొచ్చని .. 'చంద్రబాబు కూటమిలో మూడు పార్టీలున్నాయి. వీరితో పాటు బాబు జేబులో మరో జాతీయ పార్టీ ఉంది. వీరంతా మన భవిష్యత్తుపై దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ను ఓడించడానికి వాళ్లు చూస్తున్నారు. పేదలను గెలిపించడానికి నేను చూస్తున్నాను' అని చెప్పుకొచ్చారు. త్తరాంధ్ర, రాయలసీమ, ఉత్తర కోస్తా.. దక్షిణ కోస్తా సిద్ధం. విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరుగుతున్న యుద్ధం. సిద్ధమంటే ప్రజలు చేసే యుద్ధమని.. ఓ ప్రజా సముద్రమని సీఎం జగన్ అన్నారు. రాబోయే కురుక్షేత్రంలో ప్రజలది శ్రీకృష్ణుడ్ని పాత్ర అని.. తనది అర్జునుడి పాత్ర అని.. కౌరవ సైన్యంపై యుద్ధం చేయబోతున్నామని అన్నారు. జమ్మి చెట్టు మీద ఇంతకాలం దాచిన ఓటు అనే ఆయుధాన్ని ప్రయోగించాల్సిన సమయం వచ్చిందని సీఎం జగన్ పిలుపు ఇచ్చారు.

# ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన జగన్

- మార్చి 16 నుంచి ఎన్నికల ప్రచారం
- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రచారం మొదలు
- వైఎస్ జగన్.. 26 జిల్లాల్లో సభలు నిర్వహణ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి :** రాజకీయాలు వేడెక్కాయి. టీడీపీ, బీజేపీ పొత్తుతో ఏపీ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి. మరోవైపు వైనాట్ 175 అంటున్న వైసీపీ అధినేత జగన్ సైతం ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. ఎంతమంది వచ్చినా, ఎన్ని కూటములు వచ్చినా సింగిల్ గానే వస్తామంటున్న వైఎస్ జగన్.. ఈసారి 175 టార్గెట్ తప్పకూడదనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. అందుకే నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే ప్రచారపర్వానికి జగన్ సిద్ధమయ్యారు. వచ్చే 20 రోజుల్లో వైఎస్ జగన్ రాష్ట్రమంతటినీ చుట్టేసేలా కార్యాచరణ రూపొందించే పనిలో వైసీపీ అధిష్టానం పడింది. ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలతో జగన్ శనివారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే ప్రచార సన్నద్ధతపై పార్టీ ఎమ్మెల్యేలతో చర్చించారు. ఈ క్రమంలోనే మార్చి 16 నుంచి జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఉత్తరాంధ్ర నుంచి తన ప్రచారాన్ని ప్రారంభించనున్న వైఎస్ జగన్.. 26 జిల్లాల్లో సభలు, రోడ్ షోలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ కనీసం 3 నియోజకవర్గాలను కవర్ చేసేలా.. 2, 3 సభలు నిర్వహించాలని జగన్ సూచించినట్లు తెలిసింది. ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీల కూటమిపై స్పష్టత రావటంతో కూటమి టార్గెట్‌గా జగన్ ప్రచారం చేయనున్నారు. ఎన్నికల ప్రచారం ఆఖర్లో రోజుకు నాలుగైదు నియోజకవర్గాలను చుట్టేసేలా జగన్ ప్రచారం షెడ్యూల్ ఉండనున్నట్లు సమాచారం. మరోవైపు ఆఖరి సిద్ధం సభ ఆదివారం బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగింది. ఆఖరి సభ కావటం, అందులోనూ కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉందన్న సమాచారంతో వైసీపీ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వైఎస్ జగన్ మ్యానిఫెస్టో ప్రకటిస్తారనే వార్తల నేపథ్యంలో ఇప్పటివరకూ జరిగిన మూడు సిద్ధం సభలకంటే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది వైసీపీ. ఈ సభకు 43 నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు హాజరయ్యారు.

# జగన్ పాలనలో సీమ ప్రజల బతుకు ఛిద్రం



- వైసీపీ సర్కారుపై మరోసారి మండిపడ్డ నారా లోకేశ్
- జగన్ మోహన్ రెడ్డిది దరిద్ర పాదమని విమర్శ
- అనంతపురం జిల్లాలో ప్రజలు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి :** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మరోసారి మండిపడ్డారు. జగన్ పాలనలో సీమ ప్రజల బతుకు ఛిద్రమైపోయిందని, జగన్‌ది దరిద్ర పాదమని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లా ప్రజలు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా రాయదుర్గం నియోజకవర్గం మాల్యం గ్రామంలో సాగునీరు లేక బీడుబారిన పొలాలు, గతుకుల రోడ్లను చూపిస్తూ ఆయన సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేసి వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అనంతపురం జిల్లాలో ఈ పరిస్థితులు చూసి చలించిపోయానని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను గాలికొదిలేసి ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌ల పేరుతో ప్రజల రక్తాన్ని తాగుతున్న సీఎం జగన్ రాయలసీమ బిడ్డ కాదని, ఈ ప్రాంతానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో పట్టుమని పదెకరాలకు కూడా సాగునీరు అందించలేని అసమర్థుడు జగన్ అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా లక్షలాది సీమ రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమేగాక కరువుసీమలో కార్లపంట పండించిన అపర భగీరథుడు చంద్రన్న అని అన్నారు. గజదొంగ జగన్ కావాలో, విజనరీ లీడర్ చంద్రబాబు కావాలో తేల్చుకోవాల్సింది విజ్ఞులైన సీమ ప్రజలేనని ఆయన పేర్కొన్నారు.

# డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ మార్పు




- 25 నుంచి హాల్ టికెట్లు విడుదల
- హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కొత్త షెడ్యూల్
- డీఎస్సీ పరీక్ష షెడ్యూల్లో మార్పులు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీ డీఎస్సీ పరీక్షకు సంబంధించి కీలక మార్పులు చేసింది ఏపీ విద్యాశాఖ. టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య గడువుపై ఇటీవలే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కొత్త షెడ్యూల్‌ను ప్రకటించింది. ఫలితంగా మార్చి 30 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నట్లు ఏపీ విద్యాశాఖ తెలిపింది. ఏప్రిల్ 30 వరకు ఈ పరీక్షలు ఉంటాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య కమిషనర్ ఎస్. సురేష్‌కుమార్ శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ టెట్, టీఆర్టీ పరీక్షల మధ్య తగిన గడువు ఉండాలని ఇటీవలే హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. టెట్, టీఆర్టీ మధ్య తగిన గడువు ఉండాలని, ఆ విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని శ్రీకాకుళం జిల్లాకు చెందిన పెద్దిరాజు, మరో నలుగురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుత డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేసి, తగిన గడువు ఉండేలా కొత్త నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. టెట్ పరీక్షలు ముగిసిన వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీంతో ప్రిపేర్ అయ్యేందుకు అభ్యర్థులకు తగిన సమయంలేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. దీంతో అభ్యర్థులు ఒత్తిడికి లోనవుతున్నారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్లపై వాదనలు ఉన్న హైకోర్టు...టెట్, టీఆర్టీ మధ్య నాలుగు వారాలు గడువు ఉండేలా పరీక్షలు షెడ్యూల్ చేయాలని మార్చి 4వ తేదీన ప్రభుత్వాన్ని ఆదేశించింది. ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15 నుంచి ఉపాధ్యాయ నియామకం కోసం డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావలసి ఉంది. కానీ, టెట్ పరీక్షకు.. డీఎస్సీ పరీక్షకు నాలుగు వారాల సమయం ఉండాలని హైకోర్టు ఇటీవల ఉత్తర్వులు ఇవ్వటంతో.... డీఎస్సీ పరీక్ష షెడ్యూల్లో మార్పులుచేస్తూ నూతన షెడ్యూల్ రూపొందించింది.

# ప్యాకేజీ స్టార్.. బాబు డైరెక్షన్లో ఉన్నారు

- సిద్ధం సభలో మరోసారి పవన్ కళ్యాణ్ పై జగన్ సెటైర్లు
- బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలో సిద్ధం సభ
- మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశాం






**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి :** బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద జరిగిన సిద్ధం సభలో మరోసారి పవన్ కళ్యాణ్ పై జగన్ సెటైర్లు వేశారు. 'ఈ ప్యాకేజీ స్టార్ చంద్రబాబు సిట్ అంటే కూర్చుంటాడు. స్టాండ్ అంటే నిలబడతాడు. సైకిల్ దిగమంటే దిగుతాడు. తోయమంటే తోస్తాడు. పొత్తుల్లో ఉండమంటే ఉంటాడు.. విభేదించినట్లు డ్రామా ఆడమంటే ఆడతాడు' అంటూ తనదైన స్టయిల్ లో జగన్..పవన్ కళ్యాణ్ పై సెటైర్లు వేశారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ అధినేత ,సీఎం జగన్ గత కొద్దీ రోజులుగా సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. వైసీపీ సిద్ధం అంటూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ వస్తున్నారు. ఈరోజు ఆఖరి సిద్ధం సభను బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడు వద్ద ఏర్పాటు చేసారు. ఈ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు , పవన్ కళ్యాణ్ పై నిప్పులు చెరిగారు. 'ఈ ప్యాకేజీ స్టార్ తనకు సైకిల్ సీటు కావాలని అడగడు. ఎందుకు నాకు ఇన్ని తక్కువ సీట్లు ఇస్తున్నావని క్వశ్చన్ చేయడు. కావాలంటే తాను తాగే టీ గ్లాసూ బాబుకే ఇచ్చేస్తాడు. చంద్రబాబు సిట్ అంటే కూర్చుంటాడు. స్టాండ్ అంటే నిలబడతాడు. సైకిల్ దిగమంటే దిగుతాడు. తోయమంటే తోస్తాడు. పొత్తుల్లో ఉండమంటే ఉంటాడు.. విభేదించినట్లు డ్రామా ఆడమంటే ఆడతాడు' అని సెటైర్లు వేశారు. అధికారమంటే నాకు వ్యామోహం లేదు. అధికారం పోతుందనే భయం లేదు. చెసేదే చెప్తాం. చెప్పామంటే చేస్తాం. హిస్టరీ బుక్‌లో మీ బిడ్డ పేరు ఉండాలన్నదే కోరిక అని జగన్ చెప్పుకొచ్చారు. మీ అన్న మాట ఇస్తే తగ్గేదే లే. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశాం. కరోనా సమయంలో హామీలు అమలు చేశాం. 2024 తర్వాత కూడా మనం చేస్తున్న మంచి కొనసాగాలి. దేవుడి మీద తప్ప మీ అన్న పొత్తులు జిత్తులు నమ్ముకోలేదు. 2019కి ముందు మీకు మంచి భవిష్యత్తు అందిస్తానని మాటిచ్చా. 99 శాతం హామీలు అమలు చేశాం. మన సంక్షేమ పథకాల్ని చూసి తట్టుకోలేక శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేస్తున్నారు. నాపై అరడజను పార్టీలు బాణాలు ఎక్కుపెట్టాయి. బాబుకు ఓటేయడమంటే.. చంద్రముఖిని ఇంటికి తెచ్చుకోవడమే. 175కు 175 అసెంబ్లీ సీట్లు, 25 లోక్‌సభ సీట్లకు 25 సీట్లు తెచ్చుకోవడమే మన టార్గెట్. మన నేతలు ఇంటి ఇంటికి వెళ్లి జరిగిన మంచి చెబుతున్నారు. పేదవారి భవిష్యత్తు బాగుండాలంటే మరోసారి మీ అన్న గెలవాలని ..చంద్రబాబుకు ఓటేయడమంటే.. పథకాల రద్దుకు ఓటేయడమే అంటూ చెప్పుకొచ్చారు.



# బీజేపీ అభ్యర్థులు ఫిక్స్..!

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి :** ఏపీలో పొత్తులపై ఫుల్ క్లారిటీ వచ్చింది. టిడిపి,జనసేన,బిజెపి కూటమి ఖరారైంది. మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు సైతం పూర్తయింది. ఎవరెవరు ఎక్కడి నుంచి పోటీ చేయాలో ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. గత రెండు రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు, పవన్‌లు అగ్రనేతలతో సమావేశం అయ్యారు. పొత్తును ఫిక్స్ చేశారు. టిడిపి ఎన్డిఏ లోకి చేరడం లాంఛనంగా మిగిలింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోంశాఖ మంత్రి అమిత్ షాలు చంద్రబాబుకు సాదరంగా ఎన్డీఏలోకి స్వాగతం పలికారు. ఈనెల 16న జరగనున్న ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల భేటీకి చంద్రబాబుతో పాటు పవన్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. పొత్తులో భాగంగా బిజెపికి ఆరు అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంట్ స్థానాలు ఖరారు అయ్యాయి. అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజెపి పడింది. బిజెపిలో ఇప్పటికే ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. చాలామంది సీనియర్లు సైతం ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బిజెపి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రానుండడంతో ఎక్కువమంది ఎంపీలుగా పోటీ చేసేందుకే మొగ్గు చూపుతున్నారు. కొందరు సీనియర్లు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించేందుకు చూస్తున్నారు. ఈ తరుణంలో ఎమ్మెల్యేల కంటే ఎంపీ సీట్లకే బిజెపిలో గిరాకీ ఉంది.అయితే ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో బిజెపి అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసినట్లు సమాచారం. బిజెపి ముఖ్య నేత శివప్రకాష్ జి అమరావతికి ఆ జాబితాతో వస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబుతో పాటు పవన్ లతో చర్చించి జాబితాను ఫైనలైజ్ చేయనున్నారు. బిజెపికి ఆరు పార్లమెంట్ స్థానాలు దక్కిన సంగతి తెలిసిందే. అందులో రాజంపేట నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేస్తారని తెలుస్తోంది. తిరుపతి నుంచి కర్ణాటక మాజీ సిఎస్ రత్నప్రభ లేదా ఆమె కుమార్తె నిహారిక పోటీ చేయనున్నారు. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. నరసాపురం నుంచి వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు పోటీ చేస్తారని సమాచారం. అయితే దివంగత కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, నరేంద్ర వర్మల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అరుకు స్థానం నుంచి మాజీ ఎంపీ కొత్తపల్లి గీత రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీలోకి ముద్రగడ పద్మనాభం



- కుమారుడు గిరితో కలిసి వైసీపీలో చేరనున్నట్లు ప్రకటన
- మార్చి 14వ తేదీ వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ సమక్షంలో చేరిక
- కిర్లంపూడి నుంచి తాడేపల్లికి ముద్రగడ అనుచరులు భారీ ర్యాలీ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** పీలో రాజకీయ వేడి పెరిగింది. ఎన్నికలు సమయం సమీపిస్తుండటంతో పార్టీలలోకి చేరికలు, వలసలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం.. వైఎస్ఆర్‌సీపీలోకి చేరనున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఆదివారం వెల్లడించారు. తన కుమారుడు గిరితో కలిసి వైసీపీలో చేరనున్నట్లు ముద్రగడ పద్మనాభం ప్రకటించారు. మార్చి 14వ తేదీ వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. అయితే వైసీపీలో చేరే విషయమై తాను ఎలాంటి కండీషన్లు పెట్టలేదని ముద్రగడ పద్మనాభం తెలిపారు. అలాగే పార్టీ ఏ పదవి ఇచ్చినా తన వంతు న్యాయం చేస్తానని అన్నారు. మార్చి 14న కిర్లంపూడి నుంచి తాడేపల్లికి ముద్రగడ అనుచరులు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిసింది. ముద్రగడ పద్మనాభం గతంలో కాకినాడ నుంచి ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైసీపీలో చేరతారంటూ అప్పట్లోనే ప్రచారం జరిగినప్పటికీ.. ఆయన దానిని తోసిపుచ్చారు. వైసీపీలోకి వెళ్లేది లేదని స్పష్టం చేశారు. ఆ తర్వాత జనసేన, టీడీపీ నేతలు ఆయనతో భేటీ కావటంతో జనసేనలోకి వెళ్తారనే వార్తలు వచ్చాయి. ఓ దశలో ముద్రగడ పద్మనాభం కూడా అందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. త్వరలోనే జనసేనాని పవన్ కళ్యాణ్ ముద్రగడ పద్మనాభాన్ని ఆయన ఇంటికి వెళ్లి కలుస్తారని, ఆ తర్వాత ఆయన అధికారికంగా పార్టీలో చేరతారనే కథనాలు వచ్చాయి. కానీ ఆ దిశగా అడుగులు ముందుకు పడలేదు. దీంతో ముద్రగడ పద్మనాభం అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ఓ లేఖ కూడా రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే వైసీపీ నేతలు ముద్రగడతో సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. కాపు సామాజికవర్గంలో బలమైన నేతగా గుర్తింపు ఉన్న ముద్రగడను తన పార్టీలో చేర్చుకోవాలని వైసీపీ భావించింది. వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి.. ముద్రగడ పద్మనాభం ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించడంతో ముద్రగడ వైసీపీలో చేరనున్నట్లు ప్రకటించారు.



# 2014 సీన్ రిపీట్‌ఒకే వేదికపై మోదీ, పవన్, బాబు

- ఏపీ రాజకీయాల్లో 2014 సీన్ రిపీట్ కాబోతుంది
- మళ్లీ ఒకే వేదికపై మోదీ, పవన్, బాబు
- ఈ నెల 17న చిలకలూరిపేటలో సభ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీ రాజకీయాల్లో 2014 సీన్ రిపీట్ కాబోతుంది. మళ్లీ ఒకే వేదికపై ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కనిపించనున్నారు. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిలకలూరిపేటలో పాల్గొన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ(BJP పొత్తులో భాగంగా చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. చిలకలూరిపేటలోని బొప్పూడి ఆంజనేయస్వామి గుడి పక్కన సుమారు 150 ఎకరాల్లో ఈ సభ నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ స్థలాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పరిశీలించారు. టీడీపీ, జనసేన ఎన్డీఏలో చేరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ లో ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీఏ అందరినీ కలుపుకుని, రాజకీయాలకు బలమైన వేదికగా మారుతోందన్నారు. మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఇవాళ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఎన్డీఏలో చేరాయని అమిత్ షా తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ను ఎన్డీఏలోకి స్వాగతిస్తున్నామన్నారు. వీరితో భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను వేగవంతం చేస్తుందన్నారు.

# "అందరు దొంగలే"... పొత్తుపై షర్మిళ ఘాటు వ్యాఖ్యలు!



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నిన్నమొన్నటివరకూ ఏపీలో ఉన్న టీడీపీ జనసేన కూటమిలోకి తాజాగా బీజేపీ కూడా చేరిన సంగతి తెలిసిందే. వీరు వారి కోరిక మేరకు చేరారా.. వారు వీరి కోరికను మన్నించి చేరారా అనే సంగతి కాసేపు పక్కనపెడితే... 2014 తరహాలోనే టీడీపీ బీజేపీ జనసేన కలిసి పోటీ చేయబోతున్నాయి. ఈసారి జనసేన అభ్యర్థులు కూడా బరిలోకి దిగుతున్నారు. ఇందులో భాగంగా 24 ఎమ్మెల్యే స్థానాల్లో జనసేన బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే. ఇక ఈ పొత్తులో భాగంగా బీజేపీ జనసేనలకు 30 అసెంబ్లీ, 8 లోక్ సభ స్థానాలు కేటాయించినట్లు మీడియాకు లీకులు వదిలినట్లు తెలుస్తుంది. ఇందులో 6 అసెంబ్లీ, 6 లోక్ సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు బరిలో దిగబోతున్నారని కథనాలొస్తున్నాయి. ఈ క్రమంలో ఈ పొత్తులపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళ స్పందించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. అవును... సీట్ల పంపకాల సంగతి కాసేపు పక్కనపెడితే 2014 తరహాలోనే టీడీపీ బీజేపీ జనసేన కలిసి పోటీ చేస్తున్నట్లు చేసిన ప్రకటనపై వైఎస్ షర్మిళ ఘాటుగానే స్పందించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు పలు ప్రశ్నలు సంధించారు. "అందరూ దొంగలే" అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. టీడీపీబీజేపీ జనసేన పొత్తుపై స్పందించిన షర్మిళ... "అందరూ దొంగలే.. ఎందుకు కలుస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలి. పోలవరం ఇచ్చారని కలుస్తున్నారా.. ప్రత్యేక హోదా ఇచ్చారని కలుస్తున్నారా.. రాజధాని ఇచ్చారని కలుస్తున్నారా" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఐదు సంవత్సరాలపాటు బీజేపీ పొత్తుపెట్టుకుని కూడా ప్రజలకు న్యాయం చేయకపోయినా.. మళ్లీ అదే బీజేపీతో ఎందుకు కలుస్తున్నారు అని షర్మిళ సూటిగా ప్రశ్నించారు. ఈ విషయంపై ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని అన్నారు. ఇదే సమయంలో... 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదని షర్మిళ ట్విట్టర్ లో స్పందించారు.

# విశాఖ సభకు తెలంగాణ సీఎం రేవంత్.. టార్గెట్ ఎవరు?



- మొత్తం మూడు సభల్లో రేవంత్ పాల్గొనే అవకాశం
- పార్టీలో అనూహ్యమైన మార్పులు చేస్తున్న షర్మిల
- విశాఖలో ఈ నెల 15న మొదటి సభ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా వైఎస్ షర్మిల పగ్గాలు చేపట్టిన తర్వాత.. పార్టీలో అనూహ్యమైన మార్పులు చోటు చేసు కున్నాయి. పార్టీలో చేరికల మాట ఎలా ఉన్నా.. అసలు వెంటిలేటర్‌పై ఉందని అనుకున్న కాంగ్రెస్‌ను అంతో ఇంతో లేవదీసే ప్రయత్నాలు చేస్తున్నారు. నేరుగా ప్రజలతో మమేకం అవుతున్నారు. సొంత సోదరుడు వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా టార్గెట్ చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్‌లో గతానికి ఇప్పటికి కొంత మార్పు అయితే కనిపిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఎన్నికల ప్రచారానికికూడా షర్మిల శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా తొలి సభను విశాఖలో ఈ నెల 15న నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి తెలంగాణ సీఎం, కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. మొత్తం మూడు సభల్లో రేవంత్ పాల్గొనే అవకాశం ఉంది. తొలి సభ విశాఖలో ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆయన ఇక్కడకు రానున్నారు. అయితే.. ఆయన రాక వరకు ఓకే.. ఆయన ఏం చెబుతారు? ఎవరిని టార్గెట్ చేస్తారు? అనేది ఆసక్తిగా మారింది. రేవంత్ ప్రసంగంలో రెండు కోణాలు ఉండే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 1) కాంగ్రెస్ పార్టీని ఏపీలో గెలిపిస్తే.. తెలంగాణ, ఏపీ ల మధ్య ఉన్న విభజన సమస్యలకు పరిష్కారం చూపించే అవకాశం ఉందని రేవంత్ చెప్పే చాన్స్ కనిపిస్తోంది. ఇప్పటి వరకు అక్కడో పార్టీ.. ఇక్కడో పార్టీ అధికారంలోకి రావడంతో ఈ సమస్యలు పరిష్కారం కాలేదని.. అలా కాకుండా.. తెలంగాణలోనూ.. ఏపీలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. విభజన సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందనే బలమైన హామీ ఇచ్చే అవకాశం ఉంది. ఇక, 2) స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, ప్రత్యేకహోదాతో పాటు ఇతర అంశాలపై పోరాటానికి తాము కూడా సహకరిస్తారమనే హామీ ఇచ్చే అవకాశం ఉంది.ఈ వేదికపై నుంచి మేనిఫెస్టో విడుదల చేసే అవకాశం ఉంది. అదేసమయంలో ఆయన జగన్ సర్కారును టార్గెట్ చేసుకునే అవకాశం ఉంది. జగన్ వైఖరి కారణంగానే ఏపీ నుంచి హైదరాబాద్‌కు జనాలు తరలి వస్తున్నారని, ఇక్కడ పరిస్థితి ఏమీ బాగోలేదనే వాదనను కూడా ఆయన వినిపించే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా రాజధాని అమరావతి ఇష్యూను ప్రధానంగా ప్రస్తావించే చాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఏదేమైనా.. ఏపీలోరేవంత్ పర్యటన, ప్రసంగం కూడా ఆసక్తి రేపుతోంది.






# హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే...

## విశ్వ నగరానికి బీజం వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
## రియల్ ఎస్టేట్ రంగానికి పూర్తి సహకారం ఉంటుందన్న మంత్రి భట్టి విక్రమార్క







**విశాల భారతి, హైదరాబాద్ :**

కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుందని మంత్రి బట్టి విక్రమార్క అన్నారు. నగరం చుట్టూరా ఔటర్ రింగ్ రోడ్, శంషాబాద్ ఎయిర్పోర్ట్, ఐటీ కారిడార్, మెట్రో వంటి ఎన్నో అధునాతన రవాణా సదుపాయంతో పాటు బీడీఎల్, బీహెచ్ఈఎల్, ఈసీఐఎల్, డి ఆర్ డి ఓ వంటి పరిశోధనా సంస్థలు హైదరాబాద్ నగరానికి తరలివచ్చాయన్నారు. హైటెక్స్ వేదికగా జరుగుతున్న 13వ ఎడిషన్ క్రెడాయ్ ప్రాపర్టీ షో ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ తోపాటు తెలంగాణ అభివృద్ధి సాధ్యమైందని స్పష్టం చేశారు. గోదావరి, కృష్ణా, గండిపేట, మంజీరా నీటితో నగరం తాగునీటి అవసరాలను తీర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఇప్పుడు సుంకిసాల నిర్మాణం పూర్తి చేసి నగరానికి అదనపు తాగునీరు అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే కేంద్రంతో మాట్లాడి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అత్యంత క్లిష్టమైన రక్షణ శాఖ భూములను సమీకరించినట్లుగా వెల్లడించారు. రీజినల్ రింగ్ రోడ్ భూమిని కేటాయించి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్యన ఇండస్ట్రియల్ కారిడార్లను నిర్మించినట్లుగా పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరించే అన్ని రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలకమైన రియల్ ఎస్టేట్ రంగానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. అందుకు అవసరమైన రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయనతోపాటు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల ప్రాపర్టీ షోకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు రియల్ ఎస్టేట్ రంగానికి ఎంత ఘన సహకరిస్తాయన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన అతి తక్కువ సమయంలోనే 30 వేల ఉద్యోగాల భర్తీ, 40 వేల కోట్ల పెట్టుబడును ఆకర్షించడంలో ప్రభుత్వం అత్యంత ఉత్సాహ వంతమైన పనితీరుతో ఆకట్టుకుంటుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా ఉన్న హైదరాబాద్ ముందు వరసలో ఉందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో రియల్ ఎస్టేట్ రంగం కీలకపాత్రను పోషిస్తుంది అన్నారు. నిర్మాణ రంగానికి నైపుణ్యం కలిగిన విస్తృతమైన మానవ వనరులు అవసరం ఉందన్నారు. ప్రస్తుతం లేబర్ స్కిల్డ్ మాన్ పవర్ ఇతర రాష్ట్రాల వారు ఉపాధి పొందుతుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని, క్రెడాయి తమ వంతుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సానుకూల పాలన పనితీరుతో తెలంగాణ మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మెరుగైన పాలన విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో తమ వంతు సహకారం ఉంటుందన్నారు. నిర్మాణ రంగానికి అవసరమైన రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను సరి చేయాల్సిన అవసరం ఉందని క్రెడా ఎలెక్ట్ ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి సూచించారు. రియల్ ఎస్టేట్ రంగం సహకరించిన ప్రోత్సాహకాలు స్టాంప్ డ్యూటీలు రాయితీలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే హైదరాబాద్ ముందు వరుసలో ఉందని క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ జగన్నాథరావు స్పష్టం చేశారు. వైయస్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యాచరణ హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చివేశాయని తెలిపారు. రేవంత్ రెడ్డి హయాం లోని ప్రభుత్వం చేపడుతున్న మూసి రివర్ ఫ్రంట్, ఎలివేటర్ కారిడార్, మెట్రో విస్తరణ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ మరింత పురోగతి చెందేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

### క్రెడాయ్ ప్రాపర్టీ షోకు అనూహ్య స్పందన...

ఈనెల 8న మొదలైన క్రెడాయి ప్రాపర్టీ షోలో మూడు రోజులలో సందర్శకుల నుంచి అనూహ్య స్పందన వచ్చినట్లుగా నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా వీకెండ్ కావడంతో శని ఆది వారాల్లో సందర్శకులు తాకిడి గణనీయంగా పెరిగిందని, హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి సందర్శకులు వచ్చినట్లుగా వివరించారు. కేవలం రేరా అనుమతులు పొందిన ప్రాజెక్టులను మాత్రమే ప్రదర్శించామని, కొనుగోలుదారుల విశ్వసనీయతను రెట్టింపు చేసేలా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేలా తమ ప్రాపర్టీ షో పూర్తి స్థాయిలో ఉందన్నారు.














### ఆకట్టుకున్న వాసవి ప్రాజెక్టులు...



హైదరాబాద్ నగరం నలువైపులా ఆధునిక జీవన ప్రమాణాలతో నివాసం ఉండాలని కోరుకునే వారికి అనువైన ప్రాజెక్టులను వాసవి గ్రూప్ కలిగి ఉంది. కొత్తగా ఐటి కారిడార్, ఎల్బీనగర్, ఉప్పల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఎమర్జింగ్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని అన్ని రకాల ప్రాజెక్టులను కలిగి ఉన్నాం. ప్రాపర్టీ షో ద్వారా కస్టమర్లకు అధునాతన ప్రాజెక్టులను అందించాలని లక్ష్యంతో ప్రాజెక్టులను ప్రదర్శించాం. రియల్ ఎస్టేట్ రంగంలో క్రయవిక్రయాలను పెంచేలా కస్టమర్ నుంచి స్పందన వచ్చిందన్నారు. భవిష్యత్తుకు భరోసా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకునే వాసవి గ్రూప్ ప్రాజెక్టులను నిర్మిస్తుంది. గడిచిన మూడు దశాబ్ధాలుగా నిర్మించిన ప్రాజెక్టులన్నీ కూడా దేనికి అది ఎంతో ప్రత్యేకమైన నిర్మాణశైలితో చేపట్టినట్లుగానే... నార్త్ సిటీ కేంద్రంగా విస్తరిస్తున్న ఐటీ క్లస్టర్‌ను ఆనుకుని వాసవి ఆవాసా, వాసవి భువీ ప్రాజెక్టులను కస్టమర్ అభిరుచులకు అనుగుణంగా విల్లా, లగ్జరీ హైరైజ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

- కుశలవ్ రెడ్డి, వాసవి గ్రూప్, మార్కెటింగ్ హెడ్

### నిర్మాణ రంగానికి హైదరాబాద్ వేదిక..



నిర్మాణ రంగానికి హైదరాబాద్ వేదికగా ఉందని మరోసారి స్పష్టమైనది. మూడు రోజుల ప్రాపర్టీ షోలో కస్టమర్ నుంచి మంచి స్పందన వచ్చింది. ఇప్పటికీ శరవేగంతో అభివృద్ధి చెందుతున్న హైదరాబాదు నగరంలో సొంతింటి కలలో సాకారం చేసుకోవాలని మంచి ప్రాజెక్టుల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. ప్రాపర్టీ షో ద్వారా నూతన ప్రాజెక్టులను వినియోగదారులకు తీసుకువెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. హైదరాబాద్ కేంద్రంగా ఓపెన్ ప్లాటింగ్ నుంచి మొదలుకుంటే లగ్జీరియస్ ఐరన్ ప్రాజెక్టుల వరకు ఈ ప్రాపర్టీ షోలో ప్రదర్శించాం. కస్టమర్లు అభిరుచికి తగినట్లుగా ప్రాజెక్టులను ఎంచుకునేలా అవకాశం దొరికింది.

- సాయి ప్రసాద్ అపర్ణ గ్రూప్, మార్కెటింగ్ మేనేజర్



## దొడ్డి కొమరయ్య సినిమా నిర్మించడం ఒక చరిత్ర

**రాకాసి లోక్ నాథ్ రెడ్డి**

**వనపర్తి, విశాల భారతి:** తెలంగాణలో ఉన్న సబ్బండ వర్గాలన్నీ కలిసి దొడ్డి కొమురయ్య సినిమాను నిర్మించడం ఒక చరిత్రని జడ్పీ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న యాదవ సంఘం భవనంలో దొడ్డి కొమరయ్య సినిమా మీటింగు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం .సేనాపతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి తెలంగాణలో ఉన్న 33 జిల్లాలనూ తిరుగుతూ అన్ని కుల సంఘ నాయకులకు ఒకచోట కూర్చోబెట్టి సినిమా నిర్మాణం గురించి వివరిస్తూ, సినిమా నిర్మాణం కోసం సబండవర్గాలతో జిల్లా కమిటీలు వేస్తూ అందరిని భాగస్వామ్యం చేయడం చాలా గొప్ప ప్రయత్నం అని అన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ దర్శకుడు కూడా ఈన్ని వర్గాల ప్రజలతో సినిమా తీయలేదు అని అన్నారు. త్వరలోనే ప్రపంచమంతా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం వైపు చూస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ గా ఎంఏ ఖాదర్ పాషాని, జిల్లా వైస్ చైర్మన్ గా గంధం గట్టయ్యని, జిల్లా కన్వీనర్ గా బొగ్గు ఆంజనేయులుని, జిల్లా కోకన్వీనర్ చిర్ల నాగేంద్ర సాగర్ ని అన్ని కుల సంఘాల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కవి జన జ్వాల, ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ , సాక బాల నారాయణ, జీ వెంకట రాములు, మున్నూరు రవీందర్ , గంధం నాగరాజు, తోట బాలరాజు, శ్రీను నాయక్ , బాలేమియా తదితరులు పాల్గొన్నారు.



## భారిగా రేషన్ బియ్యం పట్టివేత

**120 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల ప్రధాన రహదారిలో వున్న వజ్ర రైస్ మిల్లులో భారీ ఎత్తున రేషన్ బియ్యం నిల్వ వున్నట్టు అందిన సమాచారం మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశానుసారం టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణు మూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. దాదాపు 120 టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసి రైస్ మిల్లు యజమాని సాయి కృష్ణ పై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, లస్మన్న, గజేందర్ నర్సయ్య,రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

**నారాయణఖేడ్, విశాల భారతి:** మనూరు మండల్ బోరంచ నల్ల పోచమ్మ తల్లిని ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ దర్శించుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ కుమార్ శేట్కర్ ను ప్రకటించడంతో.. ఆయన భారీ మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

**ఇది ప్రజల ప్రభుత్వం**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకాన్ని లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు వేంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని, ఇది ప్రజల ప్రభుత్వమని అన్నారు. నాగపూర్ గ్రామ ప్రజల తరపున తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**బెల్లంపల్లి, విశాల భారతి:** రెబ్బెన నుండి జగిత్యాల వైపు వెళుతున్న ఓ టిప్పర్ ను సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేయగా అందులో ఇసుకను గుర్తించారు. వెంటనే అట్టి విషయాన్ని గురించి వాహన డ్రైవర్ గాజుల విజయ్ గౌడ్ ను ప్రశ్నించగా అతడు తన నేరాన్ని ఒప్పుకొని, రెబ్బెనకు చెందిన నార్ల శ్రీనివాస్ అను వ్యక్తి దగ్గర నుండి జగిత్యాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అట్టి ఇసుకకు సంబంధించి ఎటువంటి పత్రాలు లభించనందున ఈ



సంఘటనపై, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమరి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# పసుపు ధరలు మరింత పైపైకి

**సాంగ్లీ మార్కెట్లో రూ.18,900 పలికిన ధర**

**బాల్కొండ, విశాల భారతి:** గతంలో లేనటువంటి విధంగా పసుపు ధరలు మార్కెట్లో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాలు పసుపు ధరను రూ.20వేలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేయడం, ఎగుమతులను పెంచి, దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైసెస్ బోర్డుతో పని చేయించడం తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా 20వేలు పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తామన్నారు. పసుపు రైతుల మొహాల్లో ఇప్పుడిప్పుడే ఆనందం కనబడుతుందని అన్నారు. అప్పుడెప్పుడో 2011లో పదహారు వేలు దాటిన పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. త



వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలుకు రికార్డు స్థాయిలో 17011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన పోడోళ్ళ రాజు రైతుకు సాంగ్లీ మార్కెట్లో 17,503 ధర పలకగా,నిన్న అదే గ్రామానికి చెందిన పాశపు మహేష్ అనే రైతుకు అదే మార్కెట్లో 18,900 ధర పలకడం విశేషం అని అన్నారు. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా పెరిగింది. 201819లో 6,46,947 ఎకరాలు సాగు కాగా,202223 లో 8,04,259 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఐదేళ్లలో 1,57,312 ఎకరాల పెరిగినప్పటికీ పసుపు ధరలు మాత్రం అమాంతంగా పెరుగుతున్నాయి అన్నారు. 201819లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 202223 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహిస్తూనే,పసుపు దిగుమతులను క్రమక్రమంగా తగ్గించింది. 201819లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా,202223 నాటికి దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది అన్నారు.



## రోడ్డు పనులు ప్రారంభం

**నేరేడుచర్ల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖా మరియు పౌరసరఫరాల శాఖా మాత్యులు హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ తో నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలోని సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన జడ్పిటిసి రాపోలు నరసయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు , నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , మండల నాయకులు వీరమాచినేని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చలసాని శ్రీనివాస్ , మండల నాయకులు కొణిజేటి జ్యోతి బాబు , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు , మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కే , పెంచికలదిన్నె గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికుల సమస్యలపై 100 ఎపిసోడ్ల సీరియల్

**బెల్లంపల్లి, విశాల భారతి:** ఆటో కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు, ఫైనాన్స్ వేధింపులు, తదితర సమస్యలను అద్దంలో చూపెట్టే విధంగా 100 ఎపిసోడ్ల సీరియల్ తయారయిందని ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రాము కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిత్ర హీరో రవికుమార్ అన్నారు. దీనికి అన్ని ఆటో యూనియన్ల నాయకులు సహకరించాలని హీరో కోరారు. వార వారం సైరన్ యూట్యూబ్ ఛానల్ లో మూడు సంవత్సరాలు సీరియల్ వస్తుందని తెలిపారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ మన జీవితాలు మనమే మార్చుకోవాలని, అందరం కలిసికట్టుగా పోరాడాలని, ప్రభుత్వాలు మాకోసం ఆలోచించేలా మనమే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మువీన్ గౌస్, బండారి శ్రీనివాస్ యాదవ్, హనుమాన్, ఆగ్రోస్ కమల్ , కేశబోయిన శ్రీనివాస్, మెట్టు శ్రీనివాస్, ప్రవీణ్ ప్రతాప్, రాయ మల్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిబాయ్ పూలేకు ఘన నివాళి

**నేరేడుచర్ల, విశాలభారతి:** మన ఇంట్లో చదవడం, రాయడం వచ్చిన అమ్మాయిలు ఉంటే మన ఆమెకు రుణపడి ఉండాలి.ఆమె సావిత్రిబాయి పూలే. స్త్రీల కు, దళితులకు చదువు నిషేధించబడ్డ ఆ రోజుల్లోనే భారతదేశంలో మహిళలకు మొట్ట మొదటి పాఠాలను స్థాపించారు. దీంతో బ్రాహ్మణ వాద కుల వ్యవస్థ ఆమెపై అనేక దాడులు చేసింది. స్కూల్లకు వెళ్ళనీయ కుండా ఆమెపై బురద పేడ నీళ్లు పోసేవారు. అయినా ఆమె భయ పడకుండా పక్కన మరో చీర పట్టు కెళ్లేవా రూ.చివరకు మనసులే మారటం మొదలు పెట్టారు.స్త్రీలకు వివక్ష నుంచి, దళితులకు అంట రానితనం నుండి, వితంతువులకు దురాచారాల సంఖ్యల నుంచి విముక్తి కావాలి. విముక్తి..జ్ఞానం నుంచి,జ్ఞానం..చదువు నుంచి వస్తుందిఅని చెప్పేవారు సావిత్రిబాయి. నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి ( జననం 31 1831 మరణం1031897 ఈ సందర్భంగా నేరేడుచర్ల మండల మరియు పట్టణ ఎమ్మార్పీఎస్ సావిత్రిబాయి పూలే గారికి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ సీనియర్ నాయకులు రాపోలు వెంకన్న మాదిగ నన్నెపంగా శ్రీను మాదిగ మచ్చ రాకేష్ కార్తీక్ నివాళులర్పించారు

## మిలియన్ మార్చ్ తో అనుబంధం.. మలిదశ ఉద్యమానికి కీలక ఘట్టం

**మండ్ల దేవన్న నాయుడు**

**వనపర్తి, విశాల భారతి::** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక ఘట్టంగా నిలిచిపోయింది మిలియన్ మార్చ్. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన మిలియన్ మార్చుకు నేటితో 13 ఏళ్ల పూర్తయింది. స్వరాష్ట్రం కోసం 2011 మార్చ్ 10 న హైదరాబాద్ హుస్సేన్ సాగర్ తీరంలో చేపట్టిన మార్చ్ మలిదశ ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు గుర్తు చేసుకుంటూ ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు. జన సునామీని తలపించి స్వరాష్ట్రం కల సహకారం చేసుకోవాలనే ఆకాంక్షతో నాటి పది జిల్లాల నుంచి లక్షలాదిమంది ఈ ఉద్యమంలో యువత ,ఉద్యోగుల, నాయకులు, విద్యార్థులు, అన్ని రాజకీయ పార్టీలు ప్రజా ఉద్యోగ విద్య సంఘాలతో పాటు కవులు రచయితలు కళాకారులు స్వచ్ఛందంగా పాల్గొని సాగర తీరానికి చేరుకొని, జై



తెలంగాణ, అంటూ నినాదాలు చేశామన్నారు. ఉద్యమంలోని ప్రత్యేక రాష్ట్రం ఆవశ్యకతను కేంద్రానికి చాటిచెప్పారు అని అన్నారు. ఆనాటి రోజులు ఉవ్వెత్తిన ఎగిసిన ఉద్యమంలో పాల్గొని స్వరాష్ట్రాన్ని సిద్ధించేందుకు కృషి చేశామని నెమరు వేసుకున్నారు.



## ఏసుక్రీస్తు శాంతి స్వరూపుడు

- **అవినీతి రహిత సమాజానికి ప్రభుత్వం కృషి చేస్తుంది..**
- **జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి :** నిజానికి ఏసుక్రీస్తు శాంతి స్వరూపుడని, లోకరక్షకుడని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం ఎం.బి ఓలీవ చర్చ్ నిర్వాహకులు ఇటీవల ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు పదవి బాధ్యతలు చేపట్టిన చిన్నారెడ్డికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ మేరకు చర్చి పాస్టర్ ఎస్ఎం. జానప్ప, చర్చి చైర్మన్ పిడి.సుకన్య ఆధ్వర్యంలో ఆయనను పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా రాష్ట్ర ప్రజలు కబంధహస్తాల బందీ అయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విముక్తి కలుగుతుందని అన్నారు. నిరుద్యోగ యువకులకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల



ను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి కార్యదర్శి ఎంఎస్. రోనాల్డ్, సభ్యులు పీడీ కళానందం, విద్యాసాగర్, సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ కమలమ్మ, ప్రమీల, ఎలిషేథాయి, జానీ ఎర్నెస్ట్, పిడి . జయానందం, పి జె మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## దర్గాలో మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**వనపర్తి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొక్కు తీర్చుకుంటామని అనుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దర్శన భాగ్యం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇటీవల రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పదవులు చేపట్టడంతో వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా కేంద్రంలో వెలసిన కసుమూర్ హజ్రత్ మస్తాన్ వలీ బాబా దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మొక్కు తీర్చుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, ధ్యారపోగు విజయబాబు, బేక్కరి వెంకటేష్, సమరంలో నందిమల్ల రాములు తదితరులు ఉన్నారు.

## కీసర గుట్టలో స్వామి వారికి అన్నాభిషేకం

**కీసర, విశాల భారతి:** కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలో భాగంగా ఆదివారం గర్భాలయంలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారికి అన్నభిషేకం నిర్వహించారు. సాయంత్రం మహా మండపంలో వసంతోత్సవము, పుష్పయాగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ, ఆలయ ఈ ఓ నరేందర్ రెడ్డి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**బాల్కొండ, విశాల భారతి:**గృహజ్యోతి పథకం కింద కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఉచిత విద్యుత్, రూ.500 సిలెండర్ అమల్లోకి రావడం వలన గొనుగొప్పుల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్, బోజ గౌడ్, బోజ రెడ్డి, శంకర్, గంగాధర్, ఇసుబ్, బొడ గంగారాం, గట్టు గంగారాం,మాన్సింగ్,నవీన్ గౌడ్,లింబద్రి,హరీష్,గంగారాం,నర్సా గౌడ్,ప్రసాద్, గ్రామ మహిళ సంఘాలు పాల్గొన్నారు.



# సీఎం కప్ విజేత నందిపేట్ బర్కత్పురా

**విజేతలకు అందించిన కాంగ్రెస్ నాయకులు**

**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట మండలంలోని ఖుదవండ్ పూర్ లో క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సీఎం కప్ విజేత నందిపేట్ కేంద్రంలోని బర్కత్పుర మొదటి బహుమతి సాధించింది. రెండవ బహుమతి ఖుదవండ్ పూర్ కే ఎస్ కే సాధించింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను తిలకించడానికి, ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాయేర్ బిన్ హందన్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్, మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు యూసుఫ్, సీనియర్ నాయకులు తుక్కన్న, అధ్యక్షులు నంగి గంగాధర్, సోషల్ డైరెక్టర్ తోట మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**

**సూర్యాపేట, విశాలభారతి:** సావిత్రిబాయి పూలే స్ఫూర్తి తో మహిళలు ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం పోరాడాలన్నారు. మహిళలకు రక్షణ కరువైందని, రోజురోజుకు మహిళలపై విద్యార్థులపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలన్నారు. 1908 న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాదిమంది మహిళ లు వీరోచిత పోరాట ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ,ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎల్గురి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# సుధాబ్యాంకు ద్వారా భవన నిర్మాణాల కోసం రుణాలు

**సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణంలోని బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, గృహ నిర్మాణ రంగంలో ప్రసిద్ధి చెందిన వ్యాపారులతో సుధాబ్యాంకు ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక బాలాజి గ్రాండ్ నందు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, డైరెక్టర్ లు కక్కిరేణి చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్, భోనగిరి భాస్కర్ , మీలా సందీప్ , వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల పాల్గొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ నమ్మకానికి మారుపేరుగా నిలిచిన సుధాబ్యాంకు నందు భవన నిర్మాణ రంగంలో రుణాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. లక్ష రూపాయల రుణానికి నెలకు 1200/ ఇఎమ్ ఐ ప్రకారం 15 సంవత్సరాల పాటు చెల్లించాలని అన్నారు. తమ బ్యాంకు 6 బ్రాంచ్ లతో 235 కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుందని ఆయన అన్నారు. 30 లక్షల రూపాయల వరకు ప్రాధాన్యత రుణాలుగా పరిగణిస్తామని అన్నారు. సమావేశంలో బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ సుధాబ్యాంకు నందు భవన నిర్మాణాలకు 12% వడ్డీతో ఎటువంటి అదనపు చార్జిలు లేకుండా రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. జాతీయ బ్యాంకులలో ఆర్బిఐ రెపో రెట్లు పెంచిన ప్రతిసారి వడ్డీ రేట్లు పెరుగుతాయని, కాని తమ బ్యాంకు లో రుణం తీసుకున్నప్పటి వడ్డి రేటు మాత్రమే అమలులో వుంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి రాజా, సూర్యాపేట బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మడిపల్లి శంకర్, ధర్మా రావు, అప్పం శ్రీనివాస రావు, తోట శ్యామ్ ప్రసాద్, చల్లా లక్ష్మి ప్రసాద్, నూకల వెంకట రెడ్డి, బొలిశెట్టి మధు, ఫరూక్, మీలా వంశి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువులకు ఆనందం

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**చిగురుమామిడి, విశాల భారతి:**విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నపుడే ఉపాధ్యాయుల కృషికి సార్ధకత ఉంటుందని, అందరు ప్రభుత్వ ఉద్యోగాలు,సాఫ్ట్ వేరు ఉద్యోగాలు సాధించలేరు. విద్యార్థి దశలోనే ఉన్నత భవిష్యత్ కు మార్గాలు సుగమము చేసుకోవాలని ఉపాధ్యాయులు అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య సమాజ మార్పునకు తోడ్పడుతుందని అన్నారు. ఉన్నత స్థానాల్లో ఉండి కూడా విద్యనేర్పిన గురువులను మరచిపోకుండా ఒక వేదికపైకి తీసుకువచ్చిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సత్యనారాయణ రెడ్డి, అప్పటి ఉపాధ్యాయ బృందం మల్లేశం, సురేందర్, పిఈటి కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, బ్రహ్మానందం, రాజయ్య, వసంత, మనిలా, సుజాత, 2004 2005 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహా జన సమతి అధ్యక్షులుగా ఆదినారాయణ



**భద్రాచలం, విశాలభారతి:** మహాజన సమితి మండల అధ్యక్షులుగా చింత ఆదినారాయణను నియమిస్తున్నట్లు ఆంధ్ర తెలంగాణ సమన్వయ కన్వీనర్ చంద్రుగొండ రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషిచేయాలని వ్యక్తిగత అభివృద్ధి నాయకుడిగా రాణించాలంటే పదవ ప్రాముఖ్యత తెలుసుకోవాలని ఇచ్చిన పదవిని బాధ్యతగా తమ వంతుగా ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడితే సామాజిక ప్రజాస్వామ్యం సిద్ధిస్తుందని ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలను అణగారిన వర్గాల యువతీ యువకులు తొలగించాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన చింత ఆదినారాయణ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నా మీద నమ్మకంతో మండల అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రమ దోపిడి పని ఒత్తిడి యాజమాన్యాల నిరంకుశత్వం ధోరణిపై రాబోయే రోజుల్లో విప్లవత్మకమైన మార్పుల కోసం సంఘటితంగా పోరాడేందుకు సంసిద్ధుడనై ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**జిల్లెల్ల ఆదిత్య రెడ్డి**



**వనపర్తి, విశాల భారతి:**నియోజవర్గ యువ నాయకులు ఏఐపిసి కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వృద్ధురాలి దహన సంస్కారాలు కోసం ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరవ వార్డుకు చెందిన నందిమల్ల సవరమ్మ మృతి చెందిన విషయము తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు జిల్లేల ఆదిత్యా రెడ్డి తక్షణమే స్పందించి 5000 రూపాయలు దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం కాంగ్రెస్ మత్సకార్మిక సంఘం జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య ద్వారా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అన్నివేళలా వెన్నంటే ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకొని రావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**భద్రాచలం, విశాలభారతి:** సుందరయ్య నగర్ కాలనీలో గిరిజన అభ్యుదయ సంఘం నేషనల్ జనరల్ సెక్రెటరీ చిచ్చడీ శ్రీరామమూర్తి దొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలో న్యాయ కళాశాలకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. భద్రాచలం పట్టణమును ప్రభుత్వ ఉత్తర్వులు జీవో నెంబర్ 45 ప్రకారంగా మూడు గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు 1950 సంవత్సరంలో రాజ్యాంగం ద్వారా ప్రత్యేక జాతులుగా షెడ్యూల్డ్ తెగలుగా గుర్తింపు పొందిన ఆదిమ తెగల కు పార్లమెంటు సీటు కేటాయించకుండా ఎస్టి రిజర్వుడు స్థానాలలో వలస లంబాడి సామాజిక వర్గానికి పార్లమెంటు సీటు ఇచ్చి పెద్ద పీట వేస్తున్నారని ఆరోపిం చారు పున పరిశీలన చేసి షెడ్యూల్ తెగల నిజమైన ఆదివాసులకు అన్ని పార్టీలు టికెట్ కేటాయించాలని కోరారు. సమావేశంలో మర్మం చిట్టిబాబు, దుర్గారావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** ధర్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కమ్మంపాటి ప్రశాంత్మౌనిక దంపతుల కూతురు సాన్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఈ రోజు వారి ఇంటివద్ద నిర్వహించిన పుట్టిన రోజు వేడుకకు హాజరై చిరంజీవి సాన్వికను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రమేశ్, ఆకుల సంతోష్, లొడంగి రాజు, అంబాల రమేశ్,తాల్లపెళ్ళి ఉపేందర్,తదితరులున్నారు.



# పిల్లలమర్రిలో ఘనంగా రథోత్సవం

**సూర్యాపేట, విశాలభారతి:** మహా శివరాత్రి వేడుకలలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో రథోత్సవం ఆదివారం తెల్లవారు జామున ఘనంగా నిర్వహించారు. మహాదేవనామేశ్వర స్వామి దేవాలయం నుండి ఎరకేశ్వర స్వామి దేవాలయం వరకు గ్రామ వీదుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు ఉత్సాహంగా రథాన్ని లాగుతు, డీజే పాటలకు నృత్యాలు చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులు, డైరెక్టర్ లు, భక్తులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

**కురవి, విశాలభారతి:** సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 100 సంవత్సరాల క్రితం సమాజంలో అంటరానితనం, స్త్రీల పట్ల భయంకరమైన వివక్షత ఉన్న రోజులలో అక్షరముతోనే స్త్రీలలో అభివృద్ధి సాధ్యమని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహం తో తను విద్య నేర్చుకుని మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, ఎన్ని ఆటంకాలు, అవమానాలు ఎదురైనా స్త్రీలకు విద్య నేర్పిన మొట్టమొదటి మహిళా గురువు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వారి స్ఫూర్తితో నేటి మహిళలు అన్ని రంగాలలో అగ్ర పదాన నిలవడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, సిపిఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, పోలేపాక వెంకన్న, సామెల్ వీరన్న, బూర్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొదెం వీరయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి**



**భద్రాచలం, విశాలభారతి:** మార్చి 11 వ తారీఖున భద్రాచలం విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాములోరి సన్నిధిలో పొదెం వీరయ్యకు సముచిత న్యాయం చేసే విధంగా మంత్రి వర్గంలో స్థానం కల్పించే విధంగా ఆలోచన చేయాలని మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎమ్మెల్యే గా గెలిచే అవకాశం ఉన్న కావాలని ఓడించడం జరిగిందని నాయకత్వం తప్పిదం వలన పొదెం వీరయ్య ఓటమి పాలయ్యారని ఆమె ఆవేదన చెందారు. అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలన చేసి నిడారంబరుడు త్యాగజీవి ప్రజల పక్షపాతి ఆదివాసుల ముద్దుబిడ్డ పొదెం వీరయ్యకు సముచిత న్యాయం చేయాలని రాములోరి పాదాల దగ్గర సాక్షిగా ఆదివాసీల నేతను గౌరవపదంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆ దిశగా రేవంత్ రెడ్డి ప్రకటించి వెళ్లాలని ఆమె కోరారు.

# వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

**గార్ల ,విశాలభారతి:** వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గార్ల మండలం చిన్న కిష్టాపురం పెద్ద కిష్టాపురం గ్రామాల లో విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించి సోమవారం మహబూబాద్ జిల్లా కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించనున్నావని సిపిఐ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన వికలాంగుల సమస్యలు దినదినం పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. వికలాంగుల కోసం ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెప్తున్నా ఆచరణలో ఒకటి కూడా అమలు చేయకపోవడం విచారకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం బద్రు, నేతగాని ధర్మయ్య,బి కిషన్, బీమా మోహన్, గంగావతి, మానసి వీరన్న,వీరు,మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రిని అభివృద్ధి చెయ్యాలి

**సీఎంకి రమేష్ గౌడ్ వినతి**



**భద్రాచలం, విశాలభారతి:** యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని భద్రాచలం వస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి ని సైతం యాదాద్రి లా అభివృద్ధి చెయ్యాలని బి ఆర్ ఎస్ నాయకులు తాళ్ల పల్లి రమేష్ గౌడ్ కోరారు. భద్రాద్రి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం టెండర్ ప్రక్రియ చేపట్టిన కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరారు. ముంపు నుంచి భద్రాద్రిని కాపాడాలని భద్రాచలం నుండి విడిపోయిన ముంపు మండలాలను తిరిగి తెలంగాణ లో కలపాలని లేని పక్షంలో ఐదు గ్రామ పంచాయతీ ల నైనా కలపాలని, భద్రాచలం పట్టణంలో కూరగాయల మార్కెట్ నుండి ఐటిడిఎ వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.



# పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక పట్ల హర్షం

**బయ్యారం, విశాలభారతి:** బయ్యారం బస్టాండ్ సెంటర్ లో గౌరవనీయులు మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ కీ మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కన్ఫర్మ్ అయిన శుభ సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, గార్ల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి విజయ సంకేతం తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే కి సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీ కి, కెసి వేణు గోపాల్ కి, ప్రియాంక గాంధీ కి, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వర్ రావ్ కి, ఇల్లందు నియోజక వర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య కి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత చందర్ రెడ్డి కి, బయ్యారం మండల పార్టీ పక్షాన ప్రత్యేకధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో రాంబాబు, బంగారునాగరాజు, హేమంత్, రామగిరి వెంకటేశ్వర్లు, చల్ల గోవర్ధన్, మాతంగి ఉపేందర్, భూక్యా రవి నాయక్, జంపన్న, కత్తి రాధ కృష్ణ, కొండయ్య, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం

- **ఏపీ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి**



**నడిగూడెం, విశాలభారతి:** రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా బీసీలు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. హరి బాబు కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా తెలుగు రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమాక పత్రం అందుకున్న డి హరిబాబును, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ లను యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులందరూ ఏకమై ఐకమత్యంతో ముందుకు వచ్చి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పోరాటాలు చేసి లక్ష్యం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలందరినీ ఐకమత్యంతో ఏకం చేయటానికి కంకణం కట్టుకున్న బీసీ ఐక్యవేదికను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల బీసీలందరినీ ఏకం చేయడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక యువజన సంఘం అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సందర్భంగా సిఐఎస్ ఎఫ్ లాంగ్ మార్చ్

**మోతె, విశాలభారతి :** రాబోతున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా భద్రత కల్పన భావాన్ని తెలియజేస్తూ ఆదివారం మండల పరిధిలోని నామవరం ,రాఘవాపురం, రాఘవపురం ఎక్స్ రోడ్, సిరికొండ, లాల్ తండా ,రావి పహాడ్, గ్రామాలలో నలభై మంది (సి ఐ ఎస్ ఫ్) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ తో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి , మోతే ఎస్సై యాదవేందర్ రెడ్డిల పర్యవేక్షణలో లాంగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోతే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుల్స్ రవి కుమార్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

- **జిల్లా వ్యాప్తంగా 380 మంది అభ్యర్థులకు 277 మంది హాజరు**

**సూర్యాపేట, విశాలభారతి**: టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వసతి పొందడానికి ఆదివారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో ప్రవేశ పరీక్ష కోసం జిల్లా వ్యాప్తంగా 380 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 277మంది పరీక్షకు హాజరుకాగా 13 మంది గైర్హాజర్ అయినట్లు ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో మార్కుల ద్వారా వంద మంది అభ్యర్థులను, డిగ్రీ మార్కుల ఆధారంగా మరో వంద మంది అభ్యర్థులకు స్టడీ సెంటర్లో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు గ్రూప్ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలకు కావలసిన శిక్షణ వసతి కల్పించనున్నట్లు వివరించారు. అనంతరం డిఎస్ డబ్ల్యుఓ కె.లత పరీక్ష కేంద్రాన్ని పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి. వెంకటేశులు తదితరులు ఉన్నారు.



# పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి

- **బెల్లంకొండ సత్యనారాయణ**
- **రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలో ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని వేణు గోపాలపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వందల ఎకరాల్లో వరి పంట పొలాలు ఎండిపోయి దెబ్బతిన్నాయని ఎండిపోయిన వరి పొలాలకు ఎకరానికి 20,000 రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రేఖ తిరపయ్య, సంపత్ పిచ్చయ్య, నరిబాబు,సోమలింగం, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన యాదయ్య

**చిట్యాల, విశాలభారతి:** మండలం సుంకేనపల్లి గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యాదయ్య ఘన స్వాగతం పలికారు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి వెళ్తున్న ఎమ్మెల్యేను మొదటిసారి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి నుండి సుంకేనపల్లి గ్రామం మీదుగా వెల్లంకి వరకు రోడ్డు మార్గం ఇబ్బందికరంగా ఉందని రోడ్డు నిర్మాణం చేయించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిధులు విడుదల చేయాలి

**నడిగూడెం, విశాలభారతి:** పెండింగ్ లో ఉన్న ఫోను నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల మండల 3వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే పోరాటానికై భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి తిరుమలేష్ కార్యదర్శిగా చిక్కుళ్ల ఉపేందర్ మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వల్లెపు శ్రీనివాస్,లక్ష్మయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని మాచన్ పల్లి, నాగర్ కుంట గ్రామానికి చెందిన వార్డు సభ్యులు జైపాల్ ,మరియు శ్రీకాంత్ లు మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. టిఆర్ఎస్ షాబాద్ మండల యూత్ కార్యదర్శి మాచన్ పల్లి గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ జైపాల్ జన్మదినం సందర్భంగా మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు



# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- **ఎమ్మెల్యే వేముల**
- **పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**చిట్యాల,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, పేరేపల్లి తాళ్లవెల్లంల,వెంబావి,నేరడ, గ్రామాలలో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన, మన ఊరు మనబడి కింద నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలందరికీ అందిస్తామని ఎవరూ కూడా అధైర్యపడద్దని అన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈకార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి,ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో జయలక్ష్మిగుండ్రాంపల్లి, తాళ్లవెల్లంల ఎంపీటీసీలు వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బ పద్మ కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచులు అద్దెల నర్సిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, జనగాం రవీందర్, అంతటి వెంకటేశం, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గుండ్రంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్,సింగల్ విండో మాజీ డైరెక్టర్ రామచంద్రం ,నాయకులు ఆవుల యాదయ్య, ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, బట్టు ఐలేష్, బొబ్బలి రాంరెడ్డి, వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో బిజెపిలో చేరికలు

- **చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**

**విశాలభారతి ,షాబాద్**: పార్టీ కార్యకర్తలు సమిష్టిగా బీజేపీ విజయానికి కృషి చేయాలని చేవెళ్ళ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. షాబాద్ మండలంలోని హైతాబాద్ సాయి రెడ్డి గూడెం, మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు అద్వర్యంలో నాందారఖాన్ పేట్, లింగ రెడ్డి గూడ, సాయిరెడ్డి గూడ, పెద్దవేడు గ్రామానికి చెందిన 35 మంది యువకులకి విశ్వేశ్వరరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ నాయకులు రాము, మహేందర్, కృష్ణ చారి, పొన్న రాజీవ్ రెడ్డి, పొన్న రాజేందర్ రెడ్డి, జదీశ్ గౌడ్, రవి గౌడ్, జనార్ధన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, క్యామ నారాయణ, నరేందర్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

- **రోడ్డు కొలతలు దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తప్పవు**
- **ఎంపీఓ వెంకటేశ్వరరావు**

**పినపాక, విశాలభారతి :** వేసవిలో ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని ఎంపీఓ వెంకటేశ్వర రావు తెలియజేశారు. ఆదివారం పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఆయన పర్యటించి సమస్యలను పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి రోడ్లపై నీరు నిలవ ఉండకుండా చూడాలని స్థానిక సెక్రటరీని ఆదేశించారు. ప్రతిరోజు తడి చెత్త అప్పుడు చెత్త సేకరించి డంపింగ్ షెడ్ కు తరలించి కంపోస్టు సైతం తయారు చేయాలన్నారు. గ్రామాలలో నీరు నిలువ ఉన్నచోట బ్లీచింగ్ తప్పనిసరిగా చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీలు ఆదినారాయణ, సాంబశివరావు, జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా సాదుల్ నగర్ మల్లన్న జాతర

- **పాల్గొన్న కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్**
- **యువనేతకు అపూర్వ స్వాగతం పలికిన యువకులు**

**పటాన్ చెరు(నర్సాపూర్), విశాలభారతి :** నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలంలోని సాదుల్ నగర్ గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జాతరకు హాజరై మల్లన్న స్వామి ప్రత్యేక పూజలు చేశారు. యువకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జాతరలో పాల్గొన్న నీలం మధుకు అనుకూలంగా యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పూజల అనంతరం మధు ఆలయ పూజారులు మధును సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో హత్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్,గ్రామ అధ్యక్షులు బిక్షపతి, తలరి ప్రసాద్, యాదగిరి, సంతోష్ గౌడ్, మల్లేశం, నరేందర్, ప్రసాద్, మహేష్, రాజు, గ్రామ పెద్దలు, ప్రజలు, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# రాములమ్మకు ప్రముఖుల నివాళి

**మరిపెడ, విశాలభారతి:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల సీనియర్ జర్నలిస్ట్, వార్త దినపత్రిక బోడ నాగేందర్ తల్లి బోడ రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాజకీయ, జర్నలిస్టు, సామాజిక నాయకులు ఆదివారం బోడో రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఓ డి సి ఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్రెడ్డి, ఏడో వార్డు కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు అంబటి వెంకట్ రెడ్డి తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు.

# రాంపల్లీలో బ్లాస్టింగ్ మెటీరియల్

- **పట్టుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు.**



**విశాల భారతి,కీసర :** రాంపల్లిలో అక్రమంగా లైసెన్స్ లేకుండా బ్లాస్టింగ్ మెటీరియల్ నిల్వ ఉంచిన ఇంటిపై పోలీసులు దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్ఓటి మరియు కీసర పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భాగంగా ఈ దాడి చేశారు. పల్లపు సురేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, నిందితుని వద్ద నుండి బ్లాస్టింగ్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నా పోలీసులు.అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
8
సోమవారం,
11.03.2024
హైదరాబాద్

# 15వ గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిన గీతం పూర్వ విద్యార్థి



**పటాన్ చెరు, విశాలభారతి:**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016 20) శివాలీ జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు 15వ గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి చరిత్ర సృష్టించారు. 3,200 ఒరిగామి పంది బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం, అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు మునుపు, శివాలి కుటుంబం చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్ట్ పువ్వులు, ఒరిగామి వేల్స్, పెంగ్విన్లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 14 గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది. ఇవే కాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్స్, 10 యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 15 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ నర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సిటిజన్స్ ఆటల పోటీలు..

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, విశాలభారతి:** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్ పోటీలలో సీనియర్ సిటీజన్స్ ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాను చాటారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అంతర్జాతీయ క్యారమ్స్ ఆటగాడు కే.శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... సీనియర్ సిటీజన్స్ ఆటల పోటీలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని వివరించారు.ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.నర్సిరెడ్డి, జనరల్ సెక్రటరీ పి.రవీందర్ రెడ్డి,బొందుగుల కృష్ణ రెడ్డి,సధానంద్, సావిత్రి,నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, వంగేటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కీసర గుట్ట మహ శివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని మేడ్చల్ జిల్లా డిపిఓ వెంకయ్య,డి ఎల్ పి ఓ సంబీ రెడ్డి,కీసర ఎంపిఓ వినూత్న రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ అందజేశారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**ఎల్బీనగర్ ,విశాలభారతి :** ఎల్. బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ లో సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం పాటు పడిన మహిళా చైతన్య మూర్తి, సమాజం లో రుగ్మతలు రూపుమాపడానికి ఎంతగానో కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని, వారి సేవలు మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కళ్లెం నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు ఆలూరి పుల్లయ్య, పృథ్వీరాజ్, నరసింహ రావు,ఎర్ర మహేందర్, విటల్ రెడ్డి రఘుపతి,ఆంజనేయులు, బొంగు వెంకటేష్, సాయి,ఉత్సవ కమిటీ సభ్యులు మేడిగ శ్రీధర్,స్వామి, నాగరాజు, కె.వి గౌడ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి.
- బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి.

**మేడిపల్లి, విశాలభారతి:**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఉప్పల్ డిపో టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (UTA)ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. హోటల్ SVM గ్రాండ్ హోటల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. నేటి సమాజంలో అన్నిరంగాల్లోనూ మహిళల పాత్ర కీలకంగా ఉందన్నారు.విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్వయం ఉపాధి రంగాల్లో దూసుకెళ్తున్నారని, అదే స్ఫూర్తితో రాజకీయ, వ్యాపార రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. సమాజం బాగుపడాలంటే మహిళల వల్లే సాధ్యమవుతుందని అన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి. శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఏ.వనజ తాషి, శ్రీదేవి , G. విజయలక్ష్మి ,గీత, రూహి,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగిన కౌన్సిలర్లు కాంగ్రెస్ లోకి.!

- కాంగ్రెస్ లో చేరుతున్న కారు కౌన్సిలర్లు.?
- ఖాళీ అవుతున్న మున్సిపల్ బిఆర్ఎస్.?
- ఇప్పటికే బిఆర్ఎస్ కి రాజీనామా చేసిన కౌన్సిలర్
- కాంగ్రెస్ కండువా కప్పుకోకపోయినా కారు దిగామని సంకేతాలు
- పట్టించుకోని కారు పార్టీ నాయకత్వం.?!







**చిట్యాల, విశాలభారతి:**
బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి హస్తం పార్టీ అధికారంలోకి రావడంతో నాయకుల వలసలు జోరందుకున్నాయి. చిట్యాల మున్సిపాలిటీ కారు పార్టీ కౌన్సిలర్లు హస్తం పార్టీలోకి చేరుతున్నారు. ఇప్పటికే ఒక కౌన్సిలర్ బిఆర్ఎస్ కి రాజీనామా చేశారు. అలాగే మరో ఇద్దరు కారు కౌన్సిలర్లు కూడా రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నామని వారి వారి క్యాడర్ నాయకులతో చెప్తున్నారట అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి పనులకు నిధుల మంజూరు, సమస్యల పరిష్కారం వంటివి జరుగుతాయనేది కాంగ్రెస్ లోకి వెళ్లాలనుకుంటున్న కౌన్సిలర్ల మాటలు. కౌన్సిలర్లే కాదు ద్వితీయశ్రేణి నాయకులు కూడా కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారు. బిఆర్ఎస్ నాయకత్వం జంపింగ్ ల గూర్చి పట్టించుకోవడం లేదని కనీసం రాజకీయ భవిష్యత్తుపై భరోసా కల్పించే వారు లేకుండా పోయారని అందుకే పార్టీ విడాల్సి వస్తుందని ద్వితీయ శ్రేణి నాయకులు వాపోతున్నారు.

**వలసలకు కారణం అదేనా...!**

చిట్యాల మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు అసెంబ్లీ ఎన్నికల సమయం వరకు బాగానే ఉన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లోకి రావడం,ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ పై తాజా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో దుమారం మొదలైంది. వెంకట్ రెడ్డి బ్రదర్స్ పై చిరుమర్తి వ్యాఖ్యలు చేయడం తో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలవడంతో పరిస్థితులు తారుమరయ్యాయి. అప్పటివరకు బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లోకి పోయిన నాయకులు ఇప్పుడు అంతర్మదనంలో పడ్డారు. అప్పుడు గెలుపుని అంచనా వేయలేక ఇప్పుడు ఏం చేయాలో అర్థం కాక ముఖ్య నాయకులతో లాబీయింగ్ నడిపిస్తున్నారని ద్వితీయశ్రేణి నాయకులు అనుకుంటున్నారు.?. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవద్దని హస్తం అధినాయకత్వం సూచించడంతో వలసలు ఆగాయి. కానీ ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో కారు పార్టీ లీడర్లు కాంగ్రెస్ లోకి క్యూకట్టారు. కొందరు బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకోకపోయిన నాయకత్వానికి కారు దిగుతున్నామనే స్పష్టమైన సంకేతాలను ఇస్తున్నారు. ఏది ఏమైనా అధికార పార్టీలో ఉంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాత వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు ఉంటాయనేది కారు పార్టీ దిగుతున్న నాయకుల మాట. అంతేగా దీపం ఉన్నప్పుడే ఇల్లు సక్కబెట్టుకోవాలి అన్నట్లు.

# రెడ్ మిక్స్ ప్లాంట్ ను తొలగించాలి

- ఇల్లులంతా దుమ్ము దుమ్ము
- మా ప్రాణాలతో చెలగాటం
- డస్ట్ ఎలార్జిలతో పెద్దలు ,చిన్నారులు ఇబ్బందులు..
- స్థానిక ప్రజా ప్రతినిది అండతోనె ఈ వ్యవహారం
- రెసిడెన్సియల్ జోన్ లో అనుమతులు ఎలా ఇచ్చారు.?







**మేడిపల్లి, విశాలభారతి:**
ఇల్లంత దుమ్ముతో నిండి , పెద్ద పెద్ద శబ్దాలతో పెద్దలు ,చిన్నారులు ఇబ్బందులు పడుతున్నాం. దీనికి కారణమైన అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ రెడి మిక్స్ ప్లాంట్ ని వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం 2019 లో సోంత ఇంటి కలను సాకారం చేసుకోవలనే లక్షలు వెచ్చించి హిల్స్ వ్యూ కాలనీలో ప్లాట్లను కోని ఇండ్లను నిర్మించుకుని నివసిస్తున్నామని కానీ కోందరి ప్రజా ప్రతినిదుల అండదండలతో అడ్డదారులలో అనుమతులు తెచ్చుకుని అపర ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ రెడి మిక్స్ ప్లాంట్ను నిర్వహిస్తు తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో అనారోగ్య సమస్యలతో బాదపడుతున్నామని వెంటనె ఈ రెడ్ మిక్స్ ప్లాంటును తొలగించాలని స్తానికులు ఎన్నో సార్లు ప్లాంటు ముందు నిరసన తెలిపిన అదికారులు, నాయకులు స్పందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన తమకు న్యాయం జరుగుతుందని వీరు ఆశ వ్యక్తం చేస్తున్నారు.



హిల్ వ్యూ కాలనీలో కోంత కాలంగా నివసిస్తున్నామని ఇక్కడ అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ వారి రెడి మిక్స్ ప్లాంట్ ప్రారంభ మైనప్పటినుండి ఇల్లాంతా దుమ్మ దుమ్మని తలుపులు తెరచి ఉండలేని పరిస్థితి అని, చర్మ వ్యాదులు, ఎలర్జీలతో పలువురు ఇబ్బందులు పడుతున్నారని వెంటనె ఇక్కడి నుండి ప్లాంటును తొలగించాలని కోరుతున్నారు.

**స్థానికురాలు**



**అధికారులు పట్టించుకోవడం లేదు**

2019 నుండి హాయిగా నివసిస్తున్నామని గత సంవత్సరంలో అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ వారి రెడి మిక్స్ ప్లాంటును నిర్మించారని అప్పటి నుండి ప్లాంటును తొలగించాలని పోల్యూషన్ అధికారులకు పిర్యాదు చేశామని కానీ వారు తనిఖీలకు వచ్చి యజమాన్యంతో కుమ్మక్కై వారికి అనుమతులు మంజూరు చేశారు. పర్యావరణ శాఖా మంత్రి కోండ సురేఖ కు వినతి పత్రం ఇచ్చామని, జిల్లా కలెక్టరుకు కూడ వినతి పత్రం ఇచ్చామని కాని ఎవ్వరూ తమ గోడు వినడంలేదు.

**- భరత్ రెడ్డి, కాలనీ అద్యక్షులు**



**బిఆర్ఎస్ అండతోనే ఏర్పాటు**

**- కర్రె రాజెష్, కాంగ్రెస్ నాయకులు**

అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ రెడి మిక్స్ ప్లాంట్ గురించి గతంలో కలెక్టరుకు పిర్యాదు చేశాం. ఈ ప్లాంటు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిది అనుచరుడిది కాబట్టె గతంలో అనుమతులు తెచ్చుకున్నారు. కానీ ఇప్పుడు ప్రజాపాలన కాంగ్రెస్ పాలన అని మూసి పరివాహక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిఎం నీటి శుద్ధి ప్లాంటులను ప్రారంబించి ప్రజలకు ప్రభుత్వం ఆసరాగా ఉంటె ,దుమ్ము శబ్దాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటె చూస్తూ ఊరుకోమని సిఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్తాం

**రేసిడెన్సియల్ జోన్ లో అనుమతులు ఎలా ఇచ్చారు**

**- బస్వరాజు బీజేపి నాయకులు**

రేసిడెన్సియల్ జోన్ లో ఇండస్ట్రియల్స్ కు అనుమతులు ఎలా ఇచ్చారు. ఇప్పటికే దుమ్ము,శబ్దాల వల్ల పెద్ద వయస్సు వారు మరణించారు. చిన్నారులు అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నాం. అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ వారి రెడి మిక్స్ ప్లాంట్ ను తొలగించాలి



# లాక్రోజ్ క్రీడలో పాల్గొన్న క్యాపిటల్ విద్యార్థులు

- డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ టి.హేమలత

**సికింద్రాబాద్, విశాలభారతి :**
రాష్ట్రస్థాయి మొదటి లాక్రోజ్ క్రీడల్లో షాపూర్ నగర్ కు చెందిన క్యాపిటల్ డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు యాజమాన్యం చురుగ్గా పాల్గొన్నారు. ఆదివారం సికింద్రాబాద్ జింఖానా మైదానంలో తెలంగాణ లాక్రోజ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి రాష్ట్రస్థాయి మెదటి వర్క్ షాప్ లో షాపూర్ చెందిన క్యాపిటల్ డిగ్రీ మరియు పీజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. లాక్రోజ్ క్రీడను మొదటిసారిగా నిర్వహించటం విశేషం. ఈ క్రీడల్లో పాల్గొన్న క్యాపిటల్ విద్యార్థులు మొదటి తరం విద్యార్థులుగా రికార్డ్ నమోదు చేసుకున్నారు. రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలతో పాటుగా రానున్న ఒలంపిక్స్ క్రీడల్లో లాక్రోజ్ క్రీడ ఉండడం పట్ల విద్యార్థులు ఆసక్తిగా ఈ ఆటల్లో పాల్గొన్నారు. ఈ క్రీడలో మరింతగా రాణించడానికి నైపుణ్యం గలవారితో శిక్షణ ఇప్పించుకున్నట్లు క్యాపిటల్ డిగ్రీ ,పీజీ కళాశాల యజమాన్యం పేర్కొన్నారు. తెలంగాణ లాక్రోజ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి. భువన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా లాధాము ఫౌండేషన్ చైర్మన్ కె.మాధవి లత పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులతో పాటుగా తెలంగాణ ఒలంపిక్ అధ్యక్షుడు సముద్రాల వేణుగోపాల్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.



# వంజరి కులసేవా నిరాతి ప్రశంసనీయం

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

**సికింద్రాబాద్, విశాలభారతి :**వంజరిల ఐక్యత స్ఫూర్తి సేవా నిరాతి ప్రశంసనీయం అని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ఆదివారం తార్నాక వంజరి సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా సమానంగా ఉన్నారని అన్నారు. ఓర్పు సహనానికి మారుపేరు స్త్రీ మూర్తి. స్త్రీ తల్లిగా, చెల్లిగా, కూతురుగా భార్యగా, స్నేహితురాలుగా అన్ని పాత్రలలో జీవించి అన్నింటికీ న్యాయం చేస్తున్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల జీవితాల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. స్త్రీని అబలగా చూసే కాలం చెల్లిపోయిందని మగవారికి దీటుగా సబలగా ఎదుగుతున్నారు. మహిళలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాల ఎదిగేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వివిద రంగాల్లో రాణిస్తున్న వంజరి మహిళలను ఘనంగా సన్మానించారు. పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కంధారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, సలహాదారు కాలేరు సాల్వేరు ముత్తయ్య, కాలేరు. సురేందర్, మహిళ విభాగం చైర్ పర్సన్ నీలి.విజయలక్ష్మీ, పవన్ కళ్యాణ్ మరియు వంజరి సంఘం సభ్యులు సునీత, అనురాధ, దేవిక, ఆలే గీత, శోభ,రాజు విజయలక్ష్మి మరియు సంఘం సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా వంజరి మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలోని అన్నదానం

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ , విశాలభారతి**:అమావాస్య సందర్భంగా శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానికులకు భోజనం అందించారు.ఈ సందర్భంగా అమ్మ వారి ఆశీస్సులు ప్రజల అందరి పైన ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో జాజుల విట్టల్ రావు జాజుల క్రాంతి జాజుల సాయి బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.





# భారత త్రివిధ దళాలకు సైఫాబాద్ ఎన్సీసి కేడెట్లు

**సికింద్రాబాద్, విశాలభారతి :**
ఉస్మానియా యూనివర్సిటీలోని సైఫాబాద్ సైన్స్ కాలేజీ ఎన్సీసి కేడెట్లు త్రివిద దళాలలో ఆఫీసర్లుగా ఎంపికనే ప్రధాన లక్ష్యం దిశగా దూసుకుపోతున్నారు దానికి నిదర్శనమే ఇటీవలే విడుదలైన నౌకా దళం ఫలితాలలో కళాశాలకు చెందిన కాడెట్ సాయివీర్ మరియు రాజ్ కుమార్ లు నేవీ ఎస్ఎస్ఆర్ అధికారులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారి డాక్టర్ పల్లాటి నరేశ్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రమను వారిలో టాలెంట్ ను కొనియాడారు.తమ వద్ద శిక్షణ పొందిన కేడెట్ లకు దేశ రక్షణ ప్రాథమిక బాధ్యత అనే నినాదాన్ని నింపుతూ శారీరకంగా మరియు మానసికంగా తీర్చి దిద్దుతామని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థులు దేశ సేవలో చాలా ధనికులని కొనియాడారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
9
సోమవారం, 11.03.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# జక్కన్న కోసం మహేష్.. ఎన్నేళ్ళు?

రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ మూవీగా ఈ సినిమాని కెఎల్ నారాయణ నిర్మించబోతున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి చేయబోయే సినిమా ఇదే కావడంతో ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. ఆర్ఆర్ఆర్ సినిమాతోనే హాలీవుడ్ లెజెండరీ దర్శకులని జక్కన్న మెప్పించారు. అలాగే ఆస్కార్ రేసులో కూడా నిలబడి బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డుని నాటునాటు పాటకి గాను అందుకున్నారు. ఈ కారణంగా సూపర్ స్టార్ తో చేయబోయే సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. జక్కన్న కూడా ఈ అంచనాలని అందుకోవడానికి పక్కా ప్లానింగ్ తోనే మూవీ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విజయేంద్రప్రసాద్ ఈ మూవీ కథ సిద్ధం చేశారు. సినిమా రెండు భాగాలుగా ఈ చిత్రం ఉండే అవకాశం ఉందని గతంలో విజయేంద్రప్రసాద్ చెప్పారు. రెండు భాగాలుగా అంటే బాహుబలి సిరీస్ కోసం ఎంత టైం తీసుకున్నారో అంతే స్థాయిలో ఈ మూవీకి కూడా తీసుకునే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇప్పటి వరకు సినిమాకి సంబంధించి ఎలాంటి అఫీషియల్ ప్రకటన రాలేదు. అయితే మహేష్ బాబు ఫారిన్ లో జక్కన్న సినిమాలో క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా సిద్ధం అవుతున్నాడు అనే ప్రచారం నడుస్తోంది. త్వరలో మూవీ వర్క్ షాప్ స్టార్ట్ చేసే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని కూడా టాక్ వినిపిస్తోంది. అలాగే మహేష్ బాబుకి జోడీగా హాలీవుడ్ బ్యూటీని హీరోయిన్ గా ఖరారు చేశారని, కీలక పాత్రల కోసం హాలీవుడ్ నటులని ఎంపిక చేసే పనిలో రాజమౌళి ఉన్నారని కథనాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇక ఈ సినిమా కోసం రాజమౌళి ఏకంగా సూపర్ స్టార్ నుంచి ఐదేళ్ల సమయాన్ని తీసుకుంటున్నారంట. రెండు పార్ట్స్ కి కలిపి ఐదేళ్ల సమయం కేటాయించడానికి మహేష్ బాబు కూడా ఇప్పటికే ఒప్పుకున్నారని తెలుస్తోంది. బాహుబలి సిరీస్ కోసం ప్రభాస్ కూడా ఏకంగా ఐదేళ్ల సమయం కేటాయించారు. తరువాత ఆర్ఆర్ఆర్ మూవీ కోసం తారక్, రామ్ చరణ్ మూడేళ్ళ టైం జక్కన్నకి ఇచ్చారు. ఇప్పుడు మహేష్ బాబు పాన్ వరల్డ్ మూవీ కోసం ఐదేళ్ల సమయాన్ని రాజమౌళికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక మొదటి భాగం సినిమా 2026 లో లేదా 2027 లో రావచ్చు. ఇక మరో భాగం 2029 లో రిలీజ్ కావచ్చు. మొత్తంగా జక్కన్న కోసం 5 ఏళ్ళ టైమ్ ఇస్తున్న మహేష్ మరో సినిమా వచ్చేసరికి 2030 దాటే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# త్రిష కి డబుల్ ధమాకా...?



మెగాస్టార్ చిరంజీవి కాస్త గ్యాప్ తర్వాత మొదలు పెట్టిన చిత్రం 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా పై మెగా ఫ్యాన్స్ తో పాటు తెలుగు ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఉన్నారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకు తగ్గట్లుగానే ఈ సినిమాను రూపొందిస్తున్నారు. సోషియో ఫాంటసీ కాన్సెప్ట్ తో సినిమాను రూపొందిస్తున్నట్లుగా ఇప్పటికే యూనిట్ సభ్యులు నిర్ధారించారు. చాలా కాలం తర్వాత చిరంజీవి చేస్తున్న సోషియో ఫాంటసీ సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు సినిమా చూస్తామా అంటూ ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి ప్రచారం జరుగుతోంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న అనధికారిక సమాచారం ప్రకారం హీరోయిన్ గా నటిస్తున్న త్రిష ను డబుల్ రోల్ లో చూడబోతున్నామట. ఆమె పాత్రకు కథ లో అత్యంత కీలకమైన ప్రాముఖ్యత ఉంటుందని కూడా సమాచారం అందుతోంది. మొత్తానికి చిరంజీవి సినిమాలో హీరోయిన్ గా నటించడం అంటేనే చాలా గొప్ప విషయం. అలాంటిది ముద్దుగుమ్మ త్రిష కి డబుల్ రోల్ చేసి ఎక్కువ సమయం స్క్రీన్ ప్రజెన్స్ దక్కించుకునే అవకాశం దక్కింది. అంటే ముద్దుగుమ్మ త్రిష కి డబుల్ ధమాకా అన్నట్లుగా చెప్పుకోవచ్చు. ఈ సినిమాలో చిరంజీవి, త్రిష తో పాటు సురభి, రమ్య, ఇషా చావ్లా, అశ్రిత కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ను 2025 సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది.



# 'శ్వాగ్' నుంచి క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ పరిచయం

శ్రీవిష్ణు పుట్టినరోజు సందర్భంగా, దర్శకుడు హసిత్ గోలీతో చేస్తున్న కొత్త సినిమాకి 'శ్వాగ్' అనే టైటిల్ హిలేరియస్ వీడియో ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు . టైటిల్, కాన్సెప్ట్ వీడియో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్రీవిష్ణు, హసిత్ గోలి రీయూనియన్ గా వస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్న రీతూ వర్మ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా శ్వాగ్ మేకర్స్ ఆమె పాత్రను వింజమర వంశంలోని మహారాణి రుక్మిణి దేవిగా పరిచయం చేశారు. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలో రీతూ వర్మ శ్రీవిష్ణు వ్యాఖ్యలను పరిహాసం చేస్తూ కనిపించారు. మగవారి కంటే స్త్రీలు గొప్పవారు, శక్తివంతులు అని చెప్పారు. ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శ్రీవిష్ణు, 'శ్వాగ్' అనేది మగవారి కథ, శ్వాగనికి వంశం కథ అని స్పష్టం చేశారు. వీడియో హిలేరియస్ గా ఉంది. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న శ్వాగ్ శ్రీ విష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ మూవీ.

# 'పతంగ్' లిరికల్ వీడియో సాంగ్ విడుదల



ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని హే హలో.. నమస్తే అంటూ కొనసాగే లిరికల్ వీడియో సాంగ్‌ను శనివారం హైదరబాద్‌లోని పా తబస్తీలో వినూత్నంగా విడుదల చేశారు. ఈ పాటను ప్రముఖ పాటల రచయిత, ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్, పాపులర్ దర్శకుడు అనుదీప్ కేవీలు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పాటను విడుదల చేశారు. నిర్మాతల్లో ఒకరైన సంపత్ మక మాట్లాడుతూ నేను ఈసినిమా చేయడానికి ఒకే ఒక్క కారణం నాని. కేవలం అతని మీద నమ్మకంతో సాఫ్ట్‌వేర్ ఫీల్డ్‌లో వున్న నేను ఈ సినిమాతో నిర్మాతగా మారాను. ఈ పాట విని సినిమా చేయడానికి ఓకే అన్నాను. ఈ పాటతోనే మా జర్నీ ప్రారంభం అయింది. హైదరాబాద్ బ్యూటీని చాటి చెప్పే ఈ పాట హైదరాబాద్ యాంథమ్‌గా నిలిచిపోతుంది అన్నారు. క్రియేటివ్ నిర్మాత నాని మాట్లాడుతూ ఈ సినిమాకు ఇద్దరు హీరోలతో పాటు కనిపించని మరో ఇద్దరు హీరోలు ఈ చిత్ర దర్శకుడు ప్రణీత్, సంగీత దర్శకుడు జోస్ జిమ్మి ఈ చిత్రంతో జోస్ జిమ్మిని కనీసం ఓ దశాబ్దం గుర్తుపెట్టుకుంటారు అన్నారు.

# రిద్ధి కుమార్.. వ్వాటే లుక్స్!

రిద్ధి కుమార్.. ఈ కేరళ కుట్టీ లవర్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. యంగ్ హీరో రాజ్ తరుణ్ నటించిన ఈ మూవీలో తన నటనతో ఆకట్టుకుంది అమ్మడు. ఆ సినిమా తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. రాధేశ్యామ్ మూవీలో తళుక్కున మెరిసింది. ఈ చిత్రంలో ఆర్చరీ ప్లేయర్ గా కనిపించిన రిద్ధి.. ఇప్పటి వరకు మళ్లీ టాలీవుడ్ లో సందడి చేయలేదు. ఆమె చేతిలో తెలుగు సినిమాలేవి లేవు. బాలీవుడ్ లో పలు సిరీస్ లు, సినిమాల్లో వరుస ఛాన్సులు దక్కించుకుంటోంది. ప్రస్తుతం ఆమె హిందీతోపాటు ఓ మలయాళం మూవీ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే యాక్టింగ్ లో రిద్ధి తనదైన ప్రతిభ కనబరుస్తుంటుంది. ఏ పాత్ర అయినా చక్కగా ఒదిగిపోతుంది. తన నటనతో అదరగొడుతుంది. కానీ ఇప్పటి వరకు ఆమె తన టాలెంట్ చూపించేందుకు సరైన ఛాన్స్ దొరకలేదు. అయితే గ్లామర్ పాత్రలకు రిద్ధి దూరంగా ఉండడం వల్ల ఆమెకు పెద్దగా అవకాశాలు రావడం లేదని సినీ పండితులు అంటున్నారు. కానీ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అలరిస్తుంటోంది రిద్ధి కుమార్. వరుస ఫొటోషూట్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. అందాల విందుతో కుర్రకారు మతులు పోగొడుతుంటోంది. తన స్కిన్ షోతో ఫాలోవర్స్ పెంచుకుంటోంది. తాజాగా కొత్త ఫొటోలను ఇన్ స్టాలో షేర్ చేసింది. గ్రే కలర్ కోట్ లో మెరిసింది రిద్ధి కుమార్. తన అందాలను చూపిస్తూ సూట్ ను అలా ఎగరేస్తూ ఫొటోలకు పోజులు ఇచ్చింది. నాభి అందాలు ప్రదర్శిస్తూ నెట్టింట హీటెక్కించింది. తన గ్లామర్ షోతో సెగలు పుట్టిస్తోంది. క్రేజీగా ఇంగ్లీష్ లో క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రిద్ధి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. టు మచ్ స్టన్నింగ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. A అయితే మహారాష్ట్రలోని పుణెలో రిద్ధి కుమార్ జన్మించింది. ఫిలాసఫీ లో డిగ్రీ పూర్తి చేసి సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. రిద్ధి కుమార్ కెరీర్ లో చెప్పుకోదగిన హిట్స్ లేకపోయినా వచ్చిన ఆఫర్లు అన్నీ తప్పకుండా వినియోగించుకుంటోంది ఈ అమ్మడు. మరి ఈ బ్యూటీ తన గ్లామర్ షోతో వరుస అవకాశాలు దక్కించుకుంటుందో లేదో చూడాలి...



# సేవ్ ద టైగర్స్ 2 రెడీ టు స్ట్రీమింగ్

సూపర్ హిట్ వెబ్ సిరీస్ 'సేవ్ ద టైగర్స్' సీజన్ 2 ఈ నెల 15వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కాబోతోంది. మహి వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం ఈ వెబ్ సిరీస్ ను క్రియేట్ చేశారు. అరుణ్ కొత్తపల్లి దర్శకత్వం వహించారు. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, శ్రీకాంత్ అయ్యంగార్, గంగవ్వ, వేణు యెల్దండి, సీరత్ కపూర్, పావని గంగిరెడ్డి, దేవయాని, దర్శన బానిక్, హర్ష వర్ధన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ప్రివ్యూ ఈవెంట్ ఇవాళ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత మహీ వి రాఘవ్ మాట్లాడుతూ 'సేవ్ ద టైగర్స్' వెబ్ సిరీస్ విషయంలో ముందుగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి. ముందుగానే సీజన్ 2 కూడా అనుకుని ఓకే చేయించుకున్న ఫస్ట్ సిరీస్ ఇదే అనుకుంటా. ఇలాంటి ఫన్ ఎంటర్ టైనింగ్ షోస్ లో రైటింగ్ కంటే ఆర్టిస్టుల పర్ ఫార్మెన్స్ చాలా ముఖ్యం. ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత వంటి యాక్టర్స్ అంతా ఈ కథని ఓన్ చేసుకుని నటించారు. మేము ఎడిటింగ్ టైమ్ లో చూసినప్పుడు, ఇప్పుడు మీ మధ్య సిరీస్ చూసినప్పుడు రెస్పాన్స్ లో వేరియేషన్ చూశాం. మన జీవితాల్లో జరిగే సరదా సందర్భాలను, క్యారెక్టర్ బేస్డ్ గా ఓ మంచి కామెడీ షో చేయాలనే ఆలోచన నుంచి సేవ్ ద టైగర్స్ మొదలైంది. సీజన్ 1 చేసిన ప్రదీప్ కు, ఇప్పుడు సీజన్ 2కు డైరెక్షన్ చేసిన అరుణ్ కు థ్యాంక్స్. ఈ సెకండ్ సీజన్ కూడా మీకు బాగా నచ్చుతుందని ఆశిస్తున్నాం. సేవ్ ద టైగర్స్ లో మరిన్ని సీజన్స్ చేయాలనే ఆలోచన ఉంది. నాలుగైదు సీజన్స్ తర్వాత ఇందులో బాగా వర్కవుట్ అయిన క్యారెక్టర్స్ ను తీసుకుని సినిమా కూడా చేసుకోవచ్చు అన్నారు.




# బోయపాటి దర్శకత్వంలో?



విజయ్ దేవరకొండబోయపాటి శ్రీను.. నిజంగా ఇది ఊహించని కాంబినేషన్. విజయ్ స్టైలిష్ చిత్రాల కథానాయకుడు. అతనిది విభిన్నమైన ఇమేజ్. ఇక బోయపాటి శ్రీను విషయానికొస్తే ఊరమాస్. వీరిద్దరి కలయికలో సినిమా అంటే, నిజంగా అది ఆసక్తికరమైన విషయమే. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ వీరిద్దరి కలయికలో సినిమా చేయడానికి సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం. సదరు నిర్మాణ సంస్థ వద్ద బోయపాటి, దేవరకొండ డేట్లు ఉండటంతో వీరిద్దరి కాంబినేషన్ తెరమీదకు వచ్చింది. నిర్మాత ఆదేశాల మేరకు విజయ్ కోసం కథ తయారు చేసే పనిలో పడ్డారట బోయపాటి శ్రీను. విజయ్ దేవరకొండ కూడా నిర్మాత ఆదేశాల మేరకు కథ వినడానికి రెడీ అయ్యారట. మరి ఈ ప్రాజెక్ట్ ఏ మేరకు కార్యరూపం దాల్చుతుందో వేచిచూద్దాం!.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.